RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 22 సంచిక : 136 శుక్రవారం, నవంబర్ 06, 2026 , పేజీలు - 12 వెల : 2/-

'ధైర్యం ఉంటే ప్రధానికి అధికారికంగా

లేఖ రాయండి'



న్యూ ఢిల్లీ (ప్రజాబలం): ఎస్ఐఆర్, ఈవీఎంల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ చర్చకు రావాలంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విసిరిన సవాల్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. రాహుల్‌కు నిజంగానే చర్చించాలనే చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే ప్రధానమంత్రికి అధికారికంగా లేఖ రాయాలని సూచించారు. ఎస్ఐఆర్, ఈవీఎంలు, చొరబాటుదారుల అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.రాహుల్‌పై అమిత్ షా విమర్శలుహరియాణాలోని కర్నాల్‌లో బీజేపీ నిర్వహించిన 'లోక్‌తంత్ర బచావో, అరాజకత హఠావో' యాత్రలో

మిగతా 2లో...

అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది



మహారాష్ట్ర(ప్రజాబలం): మహారాష్ట్రలోని మహాయుతి కూటమిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించిం ది. ఇటీవల కొల్హాపూర్‌లో జరిగిన గోకుల్ డె యిరీ కోఆపరేటివ్ ఎన్నికల్లో ప్రజా తీర్పును తారుమారు చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించింది. డైరెక్టర్ల బోర్డులో మెజా రిటీని దక్కించుకోవడానికి ఎన్నికల తర్వాత నిబంధనలను మార్చిందని దుయ్యబట్టారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు."గోకుల్ డెయిరీ ఎన్నికల్లో పాడి రైతులు బీజేపీ కూటమిని ఓడించారు. అందుకే ఎన్నికల తర్వాత బీజేపీ నిబంధనలను మార్చింది. ఇందుకోసం బోర్డులో నలుగురు డైరెక్టర్లను నియమించి

మిగతా 2లో...

బీసీ సంఘాలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్

ఆత్మగౌరవ భవనాలకు భారీగా నిధులు

- హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల భవనాలకు నిధులు
- ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం రూ. 88.50 కోట్లు మంజూరు
- ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం
- భూములు వెనక్కి తీసుకుంటారనే ప్రచారంలో నిజం లేదని స్పష్టీకరణ
- నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంఘాలదే అని మంత్రి పొన్నం హెచ్చరిక



హైదరాబాద్ (ప్రజాబలం): వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల కోసం 'ఆత్మగౌరవ భవనాల' నిర్మాణానికి రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) పత్రాలను అందజేశారు. అన్ని కులాల సామాజిక, సాంస్కృతిక, విద్యాభివృద్ధి లక్ష్యంగా

మిగతా 2లో...

గ్లోబల్ సమ్మిట్‌కు

పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయాలి

- టూరిజానికి మరింత సమ ప్రాధాన్యం ఇవ్వాలి
- ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

హైదరాబాద్, నవంబరు 5 : (ప్రజాబలం):

గ్లోబల్ సమ్మిట్‌కు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ఒక లైజనింగ్ అధికారిని నియమించాలని దిశానిర్దేశం చేశారు. (గురువారం) తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రుల, అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. గ్లోబల్ సమ్మిట్‌కు వచ్చే అతిథులు ఎయిర్‌పోర్ట్‌కు



చేరుకున్న వెంటనే ప్రతినిధుల రిజిస్ట్రేషన్, పాసుల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.గ్లోబల్ సమ్మిట్‌కు ముందే పూర్తి సమాచారాన్ని ప్రతినిధులకు అందజేయాలని సీఎం సూచించారు. ప్రతి విభాగానికి ప్రత్యేక అధికారి, సెక్యూరిటీ అధికారిని నియమించాలని మార్గనిర్దేశం చేశారు. టూరిజానికి మరింత సమ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో ఉన్న ప్రముఖ టూరిస్ట్ స్పాట్‌లను గ్లోబల్ సమ్మిట్‌లో ప్రదర్శించాలని నిర్దేశించారు. వాతావరణ మార్పులపైన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేకంగా

మిగతా 2లో...

కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..

అభివృద్ధి పనులపై ఫోకస్

హైదరాబాద్, నవంబరు 5 : (ప్రజాబలం):



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నవంబరు 7, 8, 9 తేదీల్లో కొడంగల్‌లో పర్యటించనున్నారు. మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో సీఎం వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. రూ. 9,053 కోట్లతో 13 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. రూ.46.08 కోట్లతో నిర్మించిన 10 ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 7వ తేదీన హకీంపేటలో మెగా రైతుమేళా, ఇండస్ట్రీయల్ ఎక్స్‌పోను ప్రారంభించనున్నారు. రైతుమేళాలో ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో సీఎం ముఖాముఖి నిర్వహించనున్నారు.పారిశ్రామికవేత్తలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. నవంబరు 8వ తేదీన స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. లగచర్ల ఇండస్ట్రీయల్ కారిడార్‌లో రూ.81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నారు. రూ.5,060 కోట్లతో కొత్వాల్‌గూడ – నాచారం రేడియల్ రోడ్డు -2కు శంకుస్థాపన చేయనున్నారు.

మిగతా 2లో...

కాంగ్రెస్ సీఎంలను

హైకమాండ్ కించ పరుస్తుందా?



ఢిల్లీ (ప్రజాబలం): రాజకీయాల్లో కొన్నిసార్లు అనుకోకుండా జరిగే పరిణా మాలు, పొరపాట్లు విపక్షాలకు పెద్ద రాజకీయ ఆయుధాలుగా మారిపోతాయి. కర్ణాటక ముఖ్య మం డీకే శివకుమార్ , తెలం గాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలకు సభలు, నిరసన ర్యాలీల వేదికగా ఎదురైన కొన్ని సంఘటనలు ఇప్పుడు జాతీయ , రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ పాల్గొన్న నిరసన ర్యాలీలలో ఈ ఇద్దరు అగ్ర నేతలను పక్కకు తోసివేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. ఇద్దరు సీఎంలకు చేదు అనుభవం ముఖ్యంగా ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో జరిగిన ఓట్ బచావో. దేశ్ బచావో ఆందోళన సందర్భంగా ప్రియాంకా గాంధీ వెనుకాల వస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని భద్రతా సిబ్బంది వెనక్కి నెట్టివేయడం, ఆయన కొద్దిసేపు ఇబ్బంది పడటంపై ప్రత్యర్థి పార్టీలు తీవ్రస్థాయిలో దాడి ప్రారంభించాయి. అంతకుము ందు ఢిల్లీ మార్చ్‌లోనే డీకే శివకు మార్‌ను కూడా ఇదే తరహాలో రాహుల్ గాంధీ సెక్యూరిటీ పక్కకు జరపడంపై కాంగ్రెస్

మిగతా 2లో...

సమస్యల వలయంగా

'సర్' ప్రక్రియ

- సర్ అభ్యంతరాలు, ఫిర్యాదులు, నోటీసుల విచారణ గడువు నవంబరు 26తో ముగియనుంది.
- ముసాయిదా జాబితా ప్రకటించిన రోజు తొలగించిన 73 లక్షల ఓట్లపైనే ప్రస్తుతం చర్చ నడుస్తోంది.



హైదరాబాద్ (ప్రజాబలం): ఓటర్ల ప్రత్యేక సవరణ జాబితాలో భాగంగా డ్రాఫ్ట్ లిస్ట్?ను ప్రకటించిన రోజు తొలగించిన 73,39,235 ఓట్లు ఏమవు తాయన్న చర్చ ప్రస్తు తం నడుస్తోంది. చిరునా మాలో లేకపోవడం, మృతి చెందడం, శాశ్వ తంగా వలస వెళ్లడం, డూప్లికేట్ (ఏఎస్‌డీడీ) కారణాలను చూపుతూ ఓట్ల ముసాయిదా జాబితాలో వీరి పేర్లను జత చేయలేదు. ఏఎస్‌డీడీ జాబితాలో నిజమైన ఓటరు పేరు ఉంటే, మళ్లీ కొత్తగా ఫారం-6 ద్వారా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారులు వెల్లడించారు.ఆగస్టు 17న ఎన్నికల సంఘం ముసాయిదా జాబితా ప్రకటించింది. కొత్త ఓటు కోసం ఇప్పటివరకు 2.39 లక్షల దరఖాస్తులే వచ్చాయి. సర్ అభ్యంతరాలు, ఫిర్యాదులు,

మిగతా 2లో...

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న

- ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు
- చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ
- బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్
- విమర్శలు చేస్తున్న కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న
- బీజేపీ-కాంగ్రెస్ మధ్య అవగాహన ఉందని ఆరోపణ



హైదరాబాద్ (ప్రజాబలం): తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేంద్రం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.తన ఎక్స్ పోస్టులో కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను, డెవలపర్‌ను అడిగినా 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్ల గురించి చెబుతారని పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు తెలియదా అని నిలదీశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి 'ఆర్ఆర్ ట్యాక్స్' పేరుతో కోట్ల రూపాయలు

మిగతా 2లో...

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి

రేవంత్ సర్కారుకు కవిత నెల రోజుల డెడ్‌లైన్



హైదరాబాద్ (ప్రజాబలం): ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నెల రోజుల గడువు ఇస్తున్నామని, లేదంటే తమ పార్టీ కార్యకర్తలే అక్రమ కట్టడాలకు 'రెడ్ మార్క్' వేస్తా రని హెచ్చరించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యప్ప సొసైటీలో సుమారు 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులే దగ్గరుండి పర్మిషన్లు ఇప్పించి డబ్బులు దండుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. భూములు,

మిగతా 2లో...

ఏపీ సీఎంఆర్ఎఫ్‌కు విట్ యూనివర్సిటీ

రూ.కోటి విరాళం.



అమరావతి, (ప్రజాబలం): ఆర్నబ్, మురసు తుఫాన్‌ల బాధితుల సహాయ, పునరావాస కార్యక్రమాల కోసం విట్ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి కోటి రూపాయలు విరాళంగా అందించారు. అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి రూ.కోటి డీడీని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ విశ్వనాథన్.. ప్రకృతి విపత్తుల

మిగతా 2లో...

సంపాదకీయం

ఓటరు జాబితాల సవరణపై కాంగ్రెస్ - బీజేపీ సమరం!

ఎస్ఐఆర్ చుట్టూ ముదురుతున్న రాజకీయ వివాదం.. ఓటు హక్కుకు ముప్పు అంటున్న విపక్షాలు.. అక్రమ ఓట్ల తొలగింపునకు అడ్డుకట్ట వేయాలంటున్న బీజేపీ.. ఎన్నికల సంఘం పారదర్శకతపై దేశవ్యాప్తంగా చర్చ



భారత ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన ఈ హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. అలాంటి ఓటు హక్కుకు సంబంధించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారాన్ని రేపుతోంది. ఓటరు జాబితాలను ప్రక్షాళన చేయడం ద్వారా నకిలీ, మరణించిన, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లను తొలగించాలన్నది ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రక్రియ ఉద్దేశం. అయితే ఈ ప్రక్రియ అమలులో పారదర్శకత లోపిస్తోందని, అర్హులైన ఓటర్ల పేర్లు కూడా తొలగిపోయే ప్రమాదం ఉందని కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. మరోవైపు ఓటరు జాబితాల ప్రక్షాళనను వ్యతిరేకించడం ద్వారా అక్రమ ఓట్లకు విపక్షాలు మద్దతు ఇస్తున్నాయని బీజేపీ విమర్శిస్తోంది. దీంతో ఓటరు జాబితాల సవరణ అంశం పరిపాలనా ప్రక్రియ నుంచి రాజకీయ పార్టీల మధ్య ప్రధాన పోరాటంగా మారింది. **ఓటరు జాబితాల సవరణపై రాజకీయ రగడ.. కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ** ఎస్ఐఆర్‌పై ఆరోపణలు, ప్రత్యారోపణలు.. ఢిల్లీలో కాంగ్రెస్ కూటమి, హైదరాబాద్‌లో బీజేపీ బలప్రదర్శన.. ప్రజాస్వామ్య సంస్థల విశ్వసనీయతపై ప్రశ్నలు.. ప్రసంగాలు కాదు, ఆచరణలోనే నిజాయితీ నిరూపించుకోవాలంటున్న ప్రజలుభారత ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, ఓటు హక్కు అత్యంత కీలకమైన అంశాలు. ప్రజలు తమ పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. అలాంటి ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఇప్పుడు దేశ రాజకీయాల్లో పెను వివాదానికి కేంద్రబిందువుగా మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఓటరు జాబితాల్లో అక్రమాలు జరుగుతున్నాయని, అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తుండగా, బీజేపీ మాత్రం అక్రమ ఓట్లు, నకిలీ ఓటర్లను తొలగించడాన్ని వ్యతిరేకించడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని విమర్శిస్తోంది. ఈ వివాదం నేపథ్యంలో నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు, నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ భారీ ర్యాలీలు నిర్వహించాయి. అయితే ఈ ప్రదర్శనల వల్ల ప్రజలకు కొత్తగా తెలిసిన విషయాలేమిటి? సమస్య పరిష్కారానికి రాజకీయ పార్టీలు చూపిస్తున్న చిత్తశుద్ధి ఎంత? అన్న ప్రశ్నలు ఇప్పుడు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. **ర్యాలీలతో సమస్యకు పరిష్కారం లభిస్తుందా?** ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉంటుంది. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం ప్రతిపక్షాల బాధ్యత. అదే సమయంలో అధికారంలో ఉన్న పార్టీలు విమర్శలకు సమాధానం చెప్పాలి. కానీ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం, భారీ ర్యాలీలు నిర్వహించడం, ప్రత్యర్థులను దూషించడం వల్ల సమస్యకు పరిష్కారం లభించదు. ఢిల్లీలో ‘ఓట్ చోర్ గద్దీ ఛోడ్’ నినాదంతో కాంగ్రెస్ కూటమి నిరసన తెలపగా, హైదరాబాద్‌లో ‘ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. అరాచకత్వాన్ని తరిమికొట్టండి’ అంటూ బీజేపీ సభ నిర్వహించింది. రెండు పార్టీలూ తమ వాదనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించాయి. అయితే ర్యాలీల వల్ల నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు, ప్రజలకు అసౌకర్యం తప్ప అసలు సమస్యపై స్పష్టత ఎంతవరకు వచ్చిందన్నది ఆలోచించాల్సిన విషయం. ప్రజలకు కావాల్సింది రాజకీయ నాయకుల ప్రసంగాలు కాదు.. తమ ఓటు హక్కుకు భరోసా. **13 కోట్ల ఓట్ల తొలగింపు.. నిజానిజాలు తేలాలి** దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో సుమారు 13 కోట్ల ఓట్లు తొలగించారన్నది విపక్షాల ప్రధాన ఆరోపణ. అయితే తొలగించిన ఓట్లన్నీ అర్హులైన భారత పౌరులవే అని భావించడం సరికాదు. మరణించిన వ్యక్తులు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నవారు, అర్హత లేని వ్యక్తుల పేర్లు కూడా ఓటరు జాబితాల్లో ఉండే అవకాశం ఉంది. అలాంటి పేర్లను తొలగించడం ఎన్నికల ప్రక్రియలో అవసరమైన చర్యే. అయితే ఆ పేర్ల తొలగింపు పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కును కూడా తొలగిస్తే అది తీవ్రమైన తప్పిదం అవుతుంది. ముఖ్యంగా చిన్నచిన్న సాంకేతిక కారణాలు చూపి, సరైన విచారణ లేకుండా ఓటర్ల పేర్లు తొలగించారనే ఆరోపణలు వస్తున్నప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. తొలగించిన మొత్తం పేర్లలో ఎంతమంది అనర్హులు? ఎంతమంది అర్హులైన ఓటర్లు? ఏ కారణాలతో పేర్లు తొలగించారు? అనే వివరాలను ఎన్నికల సంఘం స్పష్టంగా వెల్లడించాలి. అప్పుడే ప్రజల్లో నెలకొన్న అనుమానాలకు తెరపడుతుంది. **ఎన్నికల సంఘం బాధ్యత ఏమిటి?** ఎన్నికల నిర్వహణలో భారత ఎన్నికల సంఘం అత్యంత కీలకమైన రాజ్యాంగ సంస్థ. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగడం, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం దాని ప్రాథమిక బాధ్యత. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, ఇతర విపక్షాలు నిర్దిష్టమైన ఆరోపణలు చేస్తున్నప్పుడు వాటికి ఎన్నికల సంఘమే స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నేతలు ఎన్నికల సంఘం తరఫున వాదనలు వినిపించడం కంటే, ఆ సంస్థ తనంతట తానుగా ప్రజలకు వివరణ ఇవ్వడం ముఖ్యం. రాజ్యాంగ సంస్థల స్వతంత్రతపై ప్రజలకు ఎలాంటి సందేహాలు రాకుండా వ్యవహరించాల్సిన బాధ్యత వాటిపై ఉంది. ఎన్నికల సంఘం నిర్ణయాలు నిష్పక్షపాతంగా ఉన్నాయని ప్రజలు నమ్మినప్పుడే ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం బలపడుతుంది. విమర్శలు వచ్చిన ప్రతిసారీ రాజకీయ నాయకులు ఎదురుదాడికి దిగడం కంటే, వాస్తవాలను వెల్లడించడం ద్వారా అనుమానాలను నివృత్తి చేయడం సముచితం. **సుప్రీంకోర్టు జోక్యం.. అర్హులైన ఓటర్లకు న్యాయం జరగాలి** ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివాదం ఇప్పటికే సుప్రీంకోర్టు పరిధిలోకి వెళ్లింది. అర్హులైన ఓటర్లు తమ పేర్లు జాబితాల నుంచి తొలగిపోయాయని భావిస్తే, అలాంటి వారిని గుర్తించి న్యాయస్థానం దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది. కేవలం రాజకీయ వేదికలపై ఆరోపణలు చేయడం వల్ల ఉపయోగం ఉండదు. ఎవరి ఓటు హక్కు తొలగిపోయింది? ఏ కారణంతో తొలగించారు? సంబంధిత వ్యక్తి అర్హత కలిగిన పౌరుడేనా? అధికారుల విచారణలో ఎక్కడ లోపం జరిగింది? వంటి అంశాలకు ఆధారాలు సమర్పించాలి. అర్హులైన ఓటర్లను గుర్తించి న్యాయస్థానం ముందు నిలబెట్టాలని సుప్రీంకోర్టు సూచించిన నేపథ్యంలో కాంగ్రెస్ సహా విపక్షాలు ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలి. ఆరోపణలను నిరూపించే బాధ్యతను విస్మరించి కేవలం రాజకీయ ప్రసంగాలకే పరిమితమైతే వాటి విశ్వసనీయత దెబ్బతింటుంది.

(మొదటి పేజీ తరువాయి)

‘ధైర్యం ఉంటే ప్రధానికి అధికారికంగా

అమిత్ షా ప్రసంగించారు. పార్లమెంట్‌ను సజావుగా నడవనివ్వకుండా బయట రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని, ప్రవర్తన కూడా రాజ్యాంగబద్ధంగా ఉండాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు. పార్లమెంట్‌లో చర్చలకు సహకరించకుండా వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం కాంగ్రెస్ సంస్కృతిగా మారిందని విమర్శించారు. మృతుల పేర్లతో పాటు మూడు కోట్ల మంది బంగ్లాదేశ్ చొరబాటుదారులు, రోహింగ్యాల బోగస్ ఓట్లను ఎన్నికల సంఘం తొలగిస్తుంటే రాహుల్ గాంధీకి ఎందుకు అభ్యంతరమని ప్రశ్నించారు. చొరబాటుదారులే కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్నారని, అందుకే ఓటర్ల జాబితా ప్రక్షాళనను అడ్డుకునేందుకు ‘ఓట్ల చోరీ’ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దేశ పౌరులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని, చొరబాటుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని అమిత్ షా పేర్కొన్నారు.పార్లమెంట్‌లో చర్చకు బదులు ఆందోళనలా?ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ చర్చలకు అత్యున్నత వేదిక అని అమిత్ షా అన్నారు. అలాంటి వేదికలో కీలక అంశాలపై చర్చించకుండా కాంగ్రెస్ అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌ను పనిచేయనివ్వకుండా బయట వీధుల్లో ఆందోళనలు చేస్తూ అరాచకాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. 80 ఏళ్ల ప్రజాస్వామ్యం తమ మోసాలకు లొంగిపోతుందని కాంగ్రెస్ భావిస్తోందా అని ప్రశ్నించారు. పార్లమెంట్, శాసనసభలు, గ్రామాలు, పొలాల్లోనూ బీజేపీ కాంగ్రెస్‌కు తగిన సమాధానం ఇస్తుందని వ్యాఖ్యానించారు. ప్రజలను సమీకరించి ఆందోళనలు చేయాలని కాంగ్రెస్ భావిస్తే, ఎదుర్కొనేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ‘ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి’ యాత్ర రాహుల్ గాంధీకి బలమైన సమాధానమని పేర్కొన్నారు.ఓటు హక్కు విలువను వివరించిన సీఎం సైనీమరోవైపు, హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యానికి అతిపెద్ద బలం సామాన్య పౌరుడి ఓటు అని అన్నారు. సంపద, పలుకుబడి, ప్రముఖ కుటుంబాల మద్దతు లేకపోయినా, పోలింగ్ బూత్‌లో ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు ఉంటుందని వివరించారు. ఆ ఒక్క ఓటు రైతుల కష్టం, కార్మికుల ఆకాంక్షలు, యువత భవిష్యత్తు, మహిళల ఆశలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్వహించే ఓటర్ల జాబితా సవరణ సాధారణ ప్రక్రియేనని సైనీ అన్నారు. అయితే కాంగ్రెస్ అసత్యాలను ప్రచారం చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ దేశం అభివృద్ధి చెందుతోందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది

12 మందిని 16 మందిగా మార్చి మెజారిటీని దొంగలించింది. ఇది ముమ్మాటికి పాల ఉత్పత్తిదారుల ఓట్లను దొంగలించడమే. తీర్పును కల్తీ చేయడమే. అధికారాన్ని కాపాడుకోవడానికి బీజేపీ ఎంతకైనా తెగిస్తోంది. రైతుల ఓట్లను దొంగిలించే వారిని రైతాంగం ఎప్పటికీ మరచిపోదు.”13 స్థానాల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజారిటీ మరోవైపు, ఈ అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా చేసిన ఎక్స్? పోస్టు రాహుల్‌గాంధీ ట్యాగ్ చేశారు. అందులో, ఒక ఎన్నిక ముగిసిన తర్వాత, ఫలితం నచ్చలేదనే కారణంతో ప్రభుత్వం నిబంధనలను ఎలా మారుస్తుందని ఖేడా ప్రశ్నించారు. ప్రతిపాదిత మార్పులపై ఆయన మహారాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాన్ని, సహకార సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడటానికి తాము సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నట్లు ఆయన ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.“అక్టోబర్ 19న జరిగిన గోకుల్ డెయిరీ (కొల్హాపూర్ జిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంఘం) ఎన్నికల్లో మొత్తం 25 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అందులో కాంగ్రెస్ నాయకుడు సతేజ్ పాటిల్ నేతృత్వంలోని ప్యానెల్ 13 స్థానాలను గెలుచుకుని స్పష్టమైన మెజారిటీ దక్కించుకున్నారు. అధికార మహాయుతి (బీజేపీ కూటమి) ప్యానెల్ కేవలం 12 స్థానాలకే పరిమితమైంది. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడి రోజులు గడుస్తున్నప్పటికీ, ఎన్నికల సమావేశాలకు అవసరమైన 14 మంది డైరెక్టర్ల కోరం లేకపోవడంతో దాని ఛైర్మన్ పదవి ఖాళీగా ఉంది. మహాయుతి మద్దతు ఉన్న డైరెక్టర్లు గైర్హాజరై ఛైర్మన్ ఎన్నికను అడ్డుకున్న తర్వాత, నవంబర్ 10న తిరిగి ఎన్నికలు నిర్వహించాలని బాంబే హైకోర్టు ఆదేశించింది.”– పవన్ ఖేడా, కాంగ్రెస్ సీనియర్ నేత‘తీర్పును తారుమారు చేసే అవకాశం ఉంది’ఎన్నికైన బోర్డును సజావుగా పనిచేయనివ్వకుండా, మహారాష్ట్ర క్యాబినెట్ బుధవారం ఒక కొత్త ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని పవన్ ఖేడా ఆరోపించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకును మినహాయించి రూ. 500 కోట్లకు పైగా వార్షిక టర్నోవర్ ఉన్న సహకార సంస్థల మేనేజింగ్ కమిటీల్లో ఐదుగురు ప్రభుత్వ నామినేటెడ్ సభ్యులను నియమించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఇందులో నలుగురు సభ్యులకు ఓటు వేసే హక్కును కూడా కల్పించిందని పేర్కొన్నారు. దీని ద్వారా ఎన్నికల లెక్కలను మార్చి, పాల ఉత్పత్తిదారుల తీర్పును తారుమారు చేసే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు.

ఇదిలా ఉండగా, సామాజిక సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్‌కు బదులుగా ఓటరు గుర్తింపు కార్డును ఉపయోగిస్తామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందించింది. ‘ఓట్ల చోరీ’ అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు కథ ‘హక్కుల చోరీ’ అని పేర్కొంది. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ మాట్లాడుతూ, ఇకపై తమ మంత్రిత్వ శాఖ పరిధిలోని సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలను పొందాలంటే, బయోమెట్రిక్ ధ్రువీకరణతో పాటు ఓటరు గుర్తింపు కార్డు (జూ×జ) నంబర్ కూడా తప్పనిసరి అని పేర్కొన్నట్లు సమాచారం. అయితే, గత కొన్ని రోజులుగా కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పలుమార్లు ఇలాగే చెప్పారని, సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్ స్థానంలో ఓటరు గుర్తింపు కార్డును ఉపయోగిస్తామంటున్నారని కాంగ్రెస్ సీనియర్? నేత జైరాం రమేశ్? ఆరోపించారు. ఇది మోదీ ప్రభుత్వ అధికారిక విధానమేనా? అని ప్రశ్నించారు.

బీసీ సంఘాలకు

రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్

నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. గతంలో భూములు కేటాయించినప్పటికీ, కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సహకారంతో ఇప్పుడు ఆ అడ్డంకులన్నీ తొలగిపోయాయని చెప్పారు. స్థలాలను ‘రెడీ–టు–కన్‌స్ట్రక్ట్’ పద్ధతిలో లేఅవుట్లతో అభివృద్ధి చేశామని, ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసినందున కుల సంఘాలు తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు.సంవత్సరంలోగా ఈ భవనాల నిర్మాణాలు పూర్తి చేసి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులను ఇంజనీరింగ్ విభాగం, హెచ్ఎండీఏ సమన్వయంతో ‘సింగిల్ విండో’ విధానంలో జాప్యం లేకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాల పురోగతిపై బీసీ సంక్షేమ శాఖ ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తుందని తెలిపారు.బీసీ కుల సంఘాలకు కేటాయించిన ప్లాట్లను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. ఈ భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని ఏ ప్రభుత్వం వెనక్కి తీసుకోదని భరోసా ఇచ్చారు. కేటాయించిన నిధులతో నిర్ణీత సమయంలోగా భవనాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా సంఘాలపై ఉందని, జాప్యం జరిగితే సంఘాల ప్రతినిధులనే జవాబుదారీ చేస్తామని హెచ్చరించారు.అన్ని బీసీ కుల సంఘాలు సమావేశాలు, జయంతులు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలంలో ఒక సమగ్ర ‘బీసీ భవన్’ నిర్మించాలనే ప్రతిపాదనను కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తావించారు.

గ్లోబల్ సమ్మిట్‌కు

చర్చించేలా చూడాలని దిశానిర్దేశం చేశారు.నర్సరీ నుంచి ఆక్స్‌ఫర్డ్ వరకు తెలంగాణ ఎడ్యుకేషన్‌ను ప్రతిబింబించేలా గ్లోబల్ సమ్మిట్‌లో చర్చించాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబరు 15వ తేదీ వరకు సమ్మిట్ ఏర్పాట్లపై ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన..

రూ.2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్ఐఎస్ రెండో దశ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. రూ.1,410 కోట్లతో 223 బీటీ రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. కొడంగల్‌లో రూ.123 కోట్లతో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి సంబంధించిన పనులకు శ్రీకారం చుట్టనున్నారు.రూ.118.80 కోట్లతో ఏర్పాటు చేసే 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. పోలీస్ స్టేషన్లు, ఆస్పత్రులు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రారంభోత్సవాలకు హాజరుకానున్నారు. నవంబరు 9వ తేదీన హకీంపేటలో భారీ రైతు బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. రైతు సభకు 10 జిల్లాల నుంచి సుమారు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో తన మూడు రోజుల పర్యటనలో అభివృద్ధి పనులు, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

‘ఆర్ఆర్ ట్యాక్స్’ నిజమే అయితే చర్యలేవి?

మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అలాంటప్పుడు ఆ వసూళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు తరచూ వస్తున్న మోదీ, అమిత్ షాలు ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేయడం తప్ప, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు.ఆర్ఆర్ ట్యాక్స్ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ఆరోపణలు చేయడం, రాజకీయంగా విమర్శలు గుప్పించడం తప్ప ఆ వసూళ్లపై విచారణ జరిపించేందుకు బీజేపీ నేతలు చొరవ చూపడం లేదని అన్నారు.‘ఆర్ఆర్ ట్యాక్స్’ అంశంపై ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఖండించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఈ అంశం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. అయితే చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారన్న కేటీఆర్ ఆరోపణపై స్వతంత్రంగా నిర్ధారితమైన ఆధారాలు ఈ కథనంలో ప్రస్తావించలేదు.

ఏపీ సీఎంఆర్‌ఎఫ్‌కు విట్ యూనివర్సిటీ

సమయంలో రాష్ట్ర ప్రజలకు అండగా నిలవడం తమ నైతిక బాధ్యత అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు, విపత్తు సహాయం, సమాజ అభివృద్ధి కోసం విట్ సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో విట్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్లు డాక్టర్ శంకర్ విశ్వనాథన్, డాక్టర్ శేఖర్ విశ్వనాథన్, విట్–ఏపీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి పాల్గొన్నారు.

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి

టీడీఆర్ అక్రమ దందాలు తప్ప సీఎం రేవంత్‌కు మరేమీ కనిపించడం లేదని ఆమె విమర్శించారు. ఈ వ్యవహారంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.అయ్యప్ప సొసైటీలో రిజిస్ట్రేషన్లు జరగవని, అక్కడ ఇళ్లు కొనుగోలు చేసి ప్రజలు నష్టపోవద్దని కవిత సూచించారు. గురుకుల ట్రస్ట్ భూములపై గతంలో తాము ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తుచేశారు. ఇదే సొసైటీలో నారాయణ, చైతన్య వంటి విద్యాసంస్థలు కూడా ఉన్నాయని ఆమె తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనపైనా కవిత స్పందిస్తూ, ఆయన కేవలం రాజకీయాలు మాట్లాడి వెళ్లారని, రాష్ట్రంలోని కరవు పరిస్థితులపై స్పందించలేదని విమర్శించారు.

కాంగ్రెస్ సీఎంలను

అంటే కనీస గౌరవం లేదు, ప్రాంతీయ నేతలను ఢిల్లీ పెద్దలు అవమానిస్తున్నారు అంటూ బిజెపి, బిఆర్ఎస్ శ్రేణులు డిజిటల్ వేదికగా ప్రచారాన్ని హోరెత్తించాయి.

కావాలని అవమానించినట్లుగా లేని దృశ్యాలు

అయితే, ఈ విమర్శల వెనుక ఉన్న అసలు నిజా నిజాలను లోతుగా పరిశీలిస్తే.. ఇది అధిష్ఠానం చేసిన కావాలని అవమానం కాదని, భారీ స్థాయిలో జనాలు గుమిగూడినప్పుడు భద్రతా యంత్రాంగం వల్ల తలెత్తే కమ్యూనికేషన్ గ్యాప్ మరియు క్రౌడ్ మేనేజ్‌మెంట్ చిక్కులని స్పష్టమవుతోంది. ఢిల్లీ రక్షణ విభాగం , అగ్రనేతల జెడ్ ప్లస్ సెక్యూరిటీ సిబ్బంది ప్రాథమికంగా తమ ప్రొటోకాల్స్ ప్రకారమే నడుచుకుంటారు. తొక్కిసలాట జరిగే వాతావరణంలో వేదికపైకి లేదా గాంధీ కుటుంబ సభ్యుల చుట్టూ ఉన్న రక్షణ వలయంలోకి పరిమితికి మించి జనాలు నెట్టుకొచ్చినప్పుడు, సెక్యూరిటీ ఏజెంట్లు ఆ సమయంలో ముందెనకా చూడకుండా తోసివేస్తుంటారు. విషయం తీవ్రతను పసిగట్టిన డీకే శివకుమార్ స్వయంగా రంగంలోకి దిగి క్లారిటీ ఇచ్చారు. నన్ను ఎవరూ నెట్టివేయలేదు, విపక్షాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయి. తీవ్రమైన రద్దీ కారణంగా రాహుల్ గాంధీ స్వయంగా నన్ను కాపాడేందుకు ముందుకొచ్చి వాహనం ఎక్కమన్నారు అంటూ ఆయన ఆ వార్తలను ఖండించారు. అలాగే, రేవంత్ రెడ్డి విషయంలోనూ స్థానిక పోలీసుల రక్షణ వలయం, ఢిల్లీ కేడర్ల తోపులాటల నడుమ భద్రతా సిబ్బంది వ్యవహరించిన శైలే దానికి కారణం తప్ప, కాంగ్రెస్ జాతీయ నాయకత్వం సీఎం రేవంత్‌ను తక్కువ చేసి చూపిందనడంలో ఎలాంటి వాస్తవం లేదని హస్తం శ్రేణులు స్పష్టం చేస్తున్నాయి.

సమస్యల వలయంగా

నోటీసుల విచారణ గడువు ఈనెల 26తో ముగియనుంది. నవంబరు 30న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తారు. తొలగించిన ఓటర్లలో చాలా మంది ఫారం–6ను అప్లై చేసుకోలేదు. దీనిపై ఎన్నికల సంఘం కూడా ఎటువంటి ప్రత్యేక డ్రైవ్ చేపట్టలేదు. దీంతో దాదాపు 71 లక్షల మంది ఓట్లు తొలగిపోయినట్లే. వీరిలో అర్హులైన ఓటర్లూ ఉండే అవకాశం కూడా లేకపోలేదు. పలు సంస్థలు నిర్వహించిన సర్వేలోనూ అర్హులై ఉండి, తొలగింపునకు గురైన ఓటర్ల దృష్టాంతాలు కూడా ఉన్నాయి

రిటైర్డ్ ఎస్సై ఓటు తొలగింపు

కరీంనగర్ పట్టణ కేంద్రానికి సమీపంలోని వావిలాలపల్లిలో సుమారు ముప్పై ఏళ్లుగా నివసిస్తున్న పుల్లయ్య కాంబ్లే ఓటును ఎస్?ఐఆర్? ప్రక్రియలో భాగంగా శాశ్వతంగా నివాసం మారినవారి జాబితాలో చేర్చి తొలగించారు. తాను ఎస్సైగా రిటైర్ అయిన తర్వాత 1983 నుంచి ఓటు వేస్తున్నట్లు పుల్లయ్య తెలిపారు. తమ కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఉన్నా, కేవలం తన ఓటు ఎలా తీసేస్తారు? అంటూ కాంబ్లే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆ బూత్‌లో ఇద్దరి పేర్లు తొలగింపు

జనగామ జిల్లా స్టేషన్?ఘన్‌పూర్ 39వ పోలింగ్ బూత్ పరిధిలో గంగారపు స్టీఫెన్ తన తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్నారు. ఎస్?ఐఆర్?లో భాగంగా కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా తన పేరును ఆచూకీ లేనివారు, గైర్హాజరు అనే వంకతో తొలగించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే రీతిలో పొలుమారి సిలువయ్య అనే వ్యక్తి పేరును కూడా తీసివేశారు. కూలి పనులు చేసుకుంటూ గ్రామంలోనే ఉంటున్నా తన ఓటు ఎలా తొలగిస్తారని సిలువయ్య ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాద్ చాంద్రాయణగుట్ట నియోజకవర్గ పరిధిలో ఉప్పుగూడకు చెందిన కుటుంబంలోని నలుగురు ఎన్యూమరేషన్ పత్రాలను పూర్తిగా నింపి ఇచ్చారు. తమకు ఫారం అందినట్లు బీఎల్‌వో సంతకం కూడా చేసినా కూడా ఈ పత్రాలను డిజిటలైజేషన్ చేయలేదు. దీంతో చిరునామా లభ్యం కాలేదంటూ వారి ఓట్లను తొలగింపు జాబితాలో చేర్చడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు వీరు కొత్త ఓటు కోసం మళ్లీ అప్లై చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మర్పల్లి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి బి ఆర్ఎస్ మర్పల్లి మండలం మాజీ యూత్ ప్రెసిడెంట్ మధు,తెలిపారు

వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 5(ప్రజా బలం) : వికారాబాద్ జిల్లా:మర్పల్లి మండలం అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్నగర్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మర్పల్లి మండల బి.ఆర్.ఎస్ మాజీ యూత్ ప్రెసిడెంట్ మధు,పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఓటరు నమోదు, అవగాహన కార్యక్రమం గురించిమాట్లాడారు హైదరా బాద్--రంగారెడ్డి--మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జ రగనున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను పట్టభ ద్రుల ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల నియోజకవర్గ ఓటరుగా నమోదుకు ఎన్నికల నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారు ఫారం--18 ద్వారా



దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సాధారణంగా సంబంధిత అర్హత తేదీకి కనీసం మూడు సంవత్సరాల ముందు డిగ్రీ లేదా సమానమైన అర్హత పొందిన వారు సంబంధిత నియోజకవర్గంలో సాధారణ నివాసితులై ఉంటే పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో నమోదు చేసుకునే అర్హత కలిగి ఉంటారని అన్నారు .మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులను గుర్తించి, వారికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు పట్టభద్రుడు ఓటరు నమోదుకు దూరం కాకుండా గ్రామాల వారీగా ప్రత్యేక దృష్టి పెట్టి యువత నమోదు కార్యక్రమాన్ని పూర్తిస్థాయి లోసా రించాలని మర్పల్లి మండలమాజీ బి ఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మధు తెలిపారు

విద్యుత్ షాక్‌తో ఏఎల్ఎం హరీష్ మృతి.. కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్, నవంబర్ 5 ప్రజాబలం ప్రతినిధి: విధి నిర్వహణలో విద్యుత్ షాక్‌కు గురై అసిస్టెంట్ లైన్‌మెన్ హరీష్ మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అన్నారు. న్యాల్కల్ గ్రామానికి చెందిన హరీష్ అనేగుంట గ్రామ పరిధిలోని ఓటెల్ గడ్డ తండా వద్ద విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాణిక్ రావు ఆయన నివాసానికి చేరుకున్నారు. హరీష్ పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరమని, హరీష్ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. హరీష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ స్వప్న భాస్కర్, గ్రామ సర్పంచ్ జ్యోతి ప్రవీణ్, అనేగుంట మాజీ సర్పంచ్ జగదీష్, వినోద్, గౌలి రాజు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ హిప్నాసిస్ దినోత్సవం దిశగా అడుగులు

ఇండియన్ హిప్నాసిస్ కౌన్సిల్ ప్రారంభం

హైదరాబాద్, భారతదేశం । 4 నవంబర్ 2026: దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి హిప్నాటిస్టులు, హిప్నోథెరపిస్టులు పాల్గొన్న నేషనల్ హిప్నాసిస్ సమ్మిట్, హిప్నాసిస్ రంగానికి వృత్తిపరమైన గుర్తింపు, పరస్పర సహకారం మరియు సంస్థాగత అభివృద్ధి దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.
ఈ సమ్మిట్‌లో మూడు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అవి జాతీయ హిప్నాసిస్ దినోత్సవం నిర్వహణకు ప్రతిపాదన, జేమ్స్ ఎస్డైల్ అవార్డ్స్ 2026 ప్రదానం మరియు ఇండియన్ హిప్నాసిస్ కౌన్సిల్ ప్రారంభం.

→ భారతదేశ హిప్నాసిస్ చారిత్రక వారసత్వానికి గుర్తింపుగా ఒక ప్రతిపాదన

జాతీయ హిప్నాసిస్ దినోత్సవం ఆలోచనకు శ్రీకారం చుట్టిన శేషి కిరణ్ చెరుకు, ప్రతి సంవత్సరం నవంబర్ 4వ తేదీని జాతీయ హిప్నాసిస్ దినోత్సవంగా నిర్వహించాలని ప్రతిపాదించారు.
హిప్నాసిస్ రంగంలో భారతదేశానికి ఉన్న చారిత్రక కృషిని గుర్తించడం, బాధ్యతాయుతమైన అభ్యాసాన్ని ప్రోత్సహించడం, శాస్త్రీయ పరిశోధనలను విస్తరించడం మరియు ప్రజల్లో అవగాహన పెంపొందించడం ఈ ప్రతిపాదన ప్రధాన ఉద్దేశాలు.
ఈ తేదీ 1846 నవంబర్ 4న డాక్టర్ జేమ్స్ ఎస్డైల్‌కు సంబంధించిన బెంగాల్ ప్రభుత్వ అధికారిక కార్యకలాపాలను సూచిస్తుంది. పంతొమ్మిదవ శతాబ్దంలో భారతదేశంలో పనిచేసిన స్కాటిష్ శస్త్రచికిత్స వైద్యుడు డాక్టర్ ఎస్డైల్, మెస్మెరిక్ అనస్థీషియారంగంలో మార్గదర్శక ప్రయోగాలు నిర్వహించి, శస్త్రచికిత్సల్లో దాని వినియోగాన్ని నివేదించారు. భారతదేశంలో మెస్మరిజం మరియు అనస్థీషియా చరిత్రలో ఆయన పరిశోధనలు ఒక విశిష్ట అధ్యాయంగా నిలిచాయి.ఈ ప్రతిపాదనకు సమ్మిట్‌లో పాల్గొన్న వివిధ రాష్ట్రాలకు చెందిన వృత్తినిపుణులు తమ అంగీకారాన్ని తెలియజేశారు. జాతీయ హిప్నాసిస్ దినోత్సవ నిర్వహణకు మద్దతు తెలుపుతూ, దీనికి విస్తృత స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి కృషి చేయడానికి తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు.

→ వృత్తిపరమైన సేవలకు గుర్తింపుగా జేమ్స్ ఎస్డైల్ అవార్డ్స్ 2026

సమ్మిట్‌లో భాగంగా జేమ్స్ ఎస్డైల్ అవార్డ్స్ 2026 ఎక్సలెన్స్ ఇన్ హిప్నోథెరపీ ప్రదానం చేయబడ్డాయి.డాక్టర్ జేమ్స్ ఎస్డైల్ గౌరవార్థం ఏర్పాటు చేసిన ఈ అవార్డులు హిప్నాసిస్, హిప్నోథెరపీ, వృత్తిపరమైన విద్య మరియు మానసిక ఆరోగ్య అవగాహన రంగాల్లో విశేష కృషి చేస్తున్న నిపుణులను గుర్తించి సత్కరించేందుకు ఉద్దేశించబడ్డాయి.ఈ కార్యక్రమం ద్వారా హిప్నోథెరపిస్టుల అంకితభావానికి గుర్తింపు లభించడమే కాకుండా, భారతదేశ చారిత్రక వారసత్వానికి నేటి హిప్నాసిస్ నిపుణుల సమాజానికి మధ్య అనుసంధానం ఏర్పడింది.

→ ఇండియన్ హిప్నాసిస్ కౌన్సిల్ ప్రారంభం

ఈ సమ్మిట్‌లో శేషి కిరణ్ చెరుకు ఇండియన్ హిప్నాసిస్ కౌన్సిల్ ప్రారంభించారు.హిప్నాటిస్టులు, హిప్నోథెరపిస్టులు, శిక్షకులు, విద్యావేత్తలు మరియు ఈ రంగానికి సంబంధించిన వృత్తినిపుణులందరికీ ఒక జాతీయ వేదికగా ×ఽజని రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

→ ప్రధానంగా కింది అంశాలపై దృష్టి సారించనుంది:

* వృత్తిపరమైన ప్రమాణాలు మరియు నైతిక నియమావళి రూపకల్పన.
* నాణ్యమైన విద్య మరియు శిక్షణను ప్రోత్సహించడం.
* పారదర్శకమైన సర్టిఫికేషన్ మరియు కోర్సుల అక్రిడిటేషన్ విధానాలు.
* పరిశోధనలు మరియు విజ్ఞాన మార్పిడిని ప్రోత్సహించడం.
* జాతీయ స్థాయిలో వృత్తినిపుణులకు ప్రాతినిధ్యం కల్పించడం.
* బాధ్యతాయుతమైన ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం.

జాతీయ, రాష్ట్ర మరియు జిల్లా స్థాయిల్లో భాగస్వామ్యంతో పాటు వివిధ కమిటీలు, సలహా సభ్యుల సహకారంతో సమన్వయం, జవాబుదారీతనం మరియు వృత్తిపరమైన అభివృద్ధిని ప్రోత్సహించే నిర్మాణాన్ని కౌన్సిల్ ప్రతిపాదించింది.

→ జాతీయ పాలక మండలికి అధికారిక నియామక పత్రాల ప్రదానం

సమ్మిట్ సందర్భంగా ఇండియన్ హిప్నాసిస్ కౌన్సిల్ జాతీయ పాలక మండలి సభ్యులకు అధికారిక నియామక పత్రాలను అందజేశారు.శ్రీ శేషి కిరణ్ చెరుకు జాతీయ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. ఆయన కౌన్సిల్ జాతీయ నాయకత్వానికి నేతృత్వం వహించనున్నారు.

→ ఇతర నియామకాలు:

* శ్రీ అభిషేక్ మజితియా -- జనరల్ సెక్రటరీ.
* డా. కృష్ణ నకెలపు -- జాయింట్ సెక్రటరీ.
* శ్రీ చాణిక్య చంద్రకాంత్ -- ఎగ్జిక్యూటివ్ మెంబర్.
* శ్రీమతి కల్యాణ లక్ష్మి -- ఎగ్జిక్యూటివ్ మెంబర్.

ఈ నియామకాలు నాయకత్వ వ్యవస్థను మరియు సంస్థాగత నిర్మాణాన్ని స్థాపించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచాయి.

→ జాతీయ స్థాయిలో ఒక ఉమ్మడి వేదిక దిశగా ముందడుగు

ఈ సమ్మిట్ చారిత్రక వారసత్వాన్ని స్మరించుకోవడం, నేటి వృత్తినిపుణుల సేవలను గుర్తించడం మరియు భవిష్యత్తు కోసం ఒక సంస్థాగత వ్యవస్థను నిర్మించడం అనే మూడు అంశాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది.జాతీయ హిప్నాసిస్ దినోత్సవం ద్వారా ప్రతి సంవత్సరం ప్రజల్లో అవగాహన పెంపొందించడం, అవార్డుల ద్వారా ప్రస్తుత నిపుణుల సేవలను గుర్తించడం, ఇండియన్ హిప్నాసిస్ కౌన్సిల్ ద్వారా భవిష్యత్తులో ఈ రంగం అభివృద్ధికి తోడ్పడటం ఈ మూడు కార్యక్రమాల ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి.ప్రతిపాదిత జాతీయ దినోత్సవానికి వృత్తినిపుణుల మద్దతు, అవార్డుల ద్వారా నిపుణులకు గౌరవం, జాతీయ నాయకత్వ నియామకాలతో కౌన్సిల్ ప్రారంభం -- ఈ పరిణామాలన్నీ ఒక ఉమ్మడి దార్శనికతను ప్రతిబింబించాయి.
భారతదేశ హిప్నాసిస్ చరిత్రను గౌరవించడం, వృత్తినిపుణుల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం మరియు బాధ్యతాయుతమైన, సమన్వయంతో కూడిన జాతీయ హిప్నాసిస్ సమాజాన్ని నిర్మించడం ఈ సమ్మిట్ ప్రధాన సందేశంగా నిలిచింది.భారతదేశంలో హిప్నాసిస్ రంగానికి గుర్తింపు, విద్య, పరిశోధన మరియు వ్యవస్థీకృత వృత్తిపరమైన అభివృద్ధిని ప్రోత్సహించే దిశగా నేషనల్ హిప్నాసిస్ సమ్మిట్ ఒక మైలురాయిగా నిలిచింది.

Contact: 8519833399
Sheshi kiran Cheruku
National Chairperson (IHC)

ప్రజలందరూ దీపావళి పండుగను ప్రశాంతంగా సురక్షితంగా జరుపుకోవాలి



* కంగ్టి మండలం ఎస్సై దుర్గారెడ్డి కోరారు

అందోల్ నియోజకవర్గం ప్రతినిదీ నవంబర్ 05 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా : దీపావళి సందర్భంగా ప్రజలు అందరూ, ప్రశాంతంగా సురక్షితంగా జరుపుకోవాలని కంగ్టి మండలం ఎస్సై దుర్గారెడ్డి కోరారు, ఈ సందర్భంగా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు, టపాసులు విక్రయించే దుకాణదారులు తప్పని సరిగా, పోలీస్ అగ్నిమాపక శాఖల, అను మతులు లేకుండా విక్రయాలు జరిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు, టపాకాయలు కాల్చే వారు జనసంచారం లేని బహిరంగ ప్రవేశాలను ఎంచుకోవాలని, ఇల్లు దుకాణాలు వాహనాలకు దూర ంగా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు, చిన్నపిల్లలు టపాసులు కాల్చే సమయంలో, తల్లిదండ్రులు దగ్గరుండి తప్ప కుండా పర్యవేక్షించాలని, తెలిపారు, ప్రజల ం్ారూ పోలీసు సూచనలు భద్రత నిబంధనలు పాటిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘ ఃటనలు జరగకుండా, దీపావళి పండుగను, ఆనందోత్సవాలతో సురక్షితంగా జరుపు కోవాలని, ఎస్ఐ దుర్గారెడ్డి విజ్ఞప్తి చేశారు....

జీవన వ్యయాలకు అనుగుణంగా దినసరి వేతనాల సవరణపై పరిశీలన

* జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05 కలెక్టరేట్:గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న దినసరి వేతన ఉద్యోగుల వేతనాల సవరణ, పెంపుదలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూల్ ఆఫ్ రేట్స్ 2026--27లో పేర్కొన్న రేట్ల ప్రాతిపదికన దినసరి వేతనాలను సవరించడం, పెంపుదల చేయడంపై కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. ఉద్యోగుల సంక్షేమం, పెరుగుతున్న జీవనవ్యయాలను పరిగణనలోకి తీసుకొని వేతన సవరణ ప్రతిపాదనలపై అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో సహాయ కార్మిక అధికారి వి. వినోద,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, డీసీవో రామ్మోహన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి రవీందర్, వివిధ ఇంజనీరింగ్ శాఖల డీఈఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గిరిజన విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

* విద్యా ప్రమాణాల పెంపు పై ప్రత్యేక దృష్టి సారించాలి.
* విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్లు.
* టోల్ ఫ్రీ 1800-425-3369...
* వాట్సాప్ +91 9493368361 ద్వారా సమస్యలు తెలపవచ్చు.
* రాష్ట్ర పంచాయతీరాజ్, మంత్రి సీతక్క.

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05 ఏటూరు నాగారం :గురువారం ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం తదితర అంశాలపై ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు.
విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని, మౌలిక సదుపాయాల నిర్వహణపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.
అనంతరం ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి విద్యార్థుల సమస్యలను తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్ల సేవలను మంత్రి ప్రారంభించి, ఆయా నంబర్ల తో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు.
గురుకులాలు, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు తమ సమస్యలను 1800-425-3369 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి లేదా ం91 9493368361 వాట్సాప్ నంబర్‌కు సందేశం పంపి తెలియజేయవచ్చని మంత్రి తెలిపారు. సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, మంత్రి సూచనలకు అనుగుణంగా విద్యాసంస్థల పనితీరు, విద్యార్థుల సంక్షేమం, ఉపాధ్యాయుల బాధ్యతలు, మౌలిక సదుపాయాల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారులు, సహాయ గిరిజన అభివృద్ధి అధికారులు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ సంక్షేమ అధికారులు, ఐటీడీఏ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న పోలీసులు

ప్రజాబలం ప్రతినిధి (నవంబర్ -05): వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో శివ అనే వ్యక్తికి అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో రోడ్డుపై కుప్పకూలిపోయాడు. అదే సమయంలో అక్కడ విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు సల్మాన్, షకీల్, పంతులు నాయక్, నరేందర్, సతీష్ కుమార్, రాజ్‌కుమార్ వెంటనే స్పందించి బాధితుడికి ప్రథమ సహాయం అందించారు. పోలీసుల సకాల స్పందనతో బాధితుడు కొద్దిసేపటికే స్పృహలోకి వచ్చాడు .ప్రజా రక్షణే కాదు.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంలోనూ తమ మానవత్వాన్ని చాటుకున్న పోలీసుల సేవాభావాన్ని స్థానిక ప్రజలు అభినందించారు.



పేద విద్యార్థుల ప్రోత్సాహానికి పెద్దపీట.. సొంత ఖర్చులతో స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ



ప్రజాబలం ప్రతినిధి (కొనరావుపేట నవంబర్ 05) : విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించడమే లక్ష్యంగా మరిమడ్లలో సేవా కార్యక్రమం నిర్వహించారు. కోనరావుపేట మండలం మరిమడ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేములవాడ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, డాక్టర్ దీపా తమ సొంత నిధులతో స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ తగిన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదువుతూ క్రీడల్లోనూ రాణించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని పేర్కొన్నారు. విద్యార్థులకు సొంత నిధులతో క్రీడా దుస్తులు అందించిన వికాస్ రావు, దీపా మేడంకు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, సర్పంచ్ కోలా స్వాతి, పాలకవర్గ సభ్యులు, బీజేపీ జిల్లా నాయకులు గోపాడి సురేందర్ రావు, గొట్టే రామచంద్రం, సిరికొండ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కోనేటి రేణుక, మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ, కుమ్మరి దిలీప్ కుమార్, బొల్లం శ్రీనివాస్, తోట్ల వినోద్, బూత్ అధ్యక్షులు అనోక్, తిరుపతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బూచన్ పల్లి అనుమానాస్పద వ్యక్తి దగ్గర గంజాయి నీ గుర్తించిన మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ రవుఫ్ , సిబ్బంది



వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 5(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం మర్పల్లి మండల పరిధిలోమధ్యానం 1:00 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి అనుమానస్పదంగా భూచనపల్లి గ్రామ శివారులో పొలాల వద్ద తిరుగుతూ గంజాయి తీసుకొని వస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందగా ఎస్సై మరియు తన సిబ్బంది పి సి ఎల్లయ్య, పి సి నరసింహ, కలిసి అక్కడికి వెళ్లి ఇట్టి అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తి నీ తనిఖీ చేయగా అతని వద్ద ఒక ప్లాస్టిక్ కవర్లో 20 గ్రాముల గాంజా ఉన్నట్లు గురించినము ఇట్టి వ్యక్తిని విచారించగా ఇతడు భూచన్పల్లి గ్రామానికి చెందిన జైపాల్ గా గుర్తించి అతను అదే గ్రామానికి చెందిన మల్ రెడ్డి దగ్గర నుండి గాంజా కొన్నాడు కావున ఇద్దరు వ్యక్తుల పైన కేసు నమోదు చేయడం జరిగింది మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

- పట్టుదలతో చదివి.. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించాలి.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంత్రి సీతక్క





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05 ఏటూరు నాగారం :గురువారం ఏటూరునాగారం కేంద్రంలోని ఐటీడీఏ యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఎస్ఐ, పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల శిక్షణను మంత్రి పరిశీలించారు. అభ్యర్థులతో నేరుగా మాట్లాడి శిక్షణ, వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఉద్యోగాలు సాధించే లక్ష్యంతో అభ్యర్థులు సన్నద్ధం కావాలని సూచించారు. జిల్లాకు మరిన్ని పోస్టులు కేటాయించాలని ముఖ్యమంత్రితో మాట్లాడామని, అదనపు పోస్టుల కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. జిల్లా యువతకు శిక్షణ అందించేందుకు కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీఓతో చర్చించి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఐటీడీఏ ద్వారా గిరిజన అభ్యర్థులకు, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభ్యర్థులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విశ్వ అకాడమీ ద్వారా కల్పిస్తున్న శిక్షణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోటీ రోజురోజుకూ పెరుగుతున్నందున వచ్చే అవకాశంలో ప్రయత్నిద్దామనే ఆలోచనకు తావివ్వకుండా, ఈసారి పరీక్షల్లోనే విజయం సాధించాలనే పట్టుదలతో చదవాలని మంత్రి సూచించారు. కుటుంబ సమస్యలు, ఇతర ఇబ్బందులను ఈ రెండు, మూడు నెలలు పక్కనపెట్టి శిక్షణ, పరీక్షల సన్నద్ధతపైనే దృష్టి సారించాలని తెలిపారు. వసతి సౌకర్యాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రయాణ సమయం ఆదా అవుతుందని, ఆ సమయాన్ని చదువుకు కేటాయించాలని సూచించారు. కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల సాధనకు శారీరక దారుఢ్యం, మానసిక సామర్థ్యం రెండూ అవసరమని, శిక్షకులు అందిస్తున్న శిక్షణను శ్రద్ధగా అనుసరించాలని పేర్కొన్నారు. శిక్షణలో ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అభ్యర్థులకు తెలిపారు.పరీక్షల్లో ప్రశ్నలను క్షుణ్ణంగా చదివి, ఇచ్చిన సమాధానాలను పరిశీలించి సరైన సమాధానాన్ని గుర్తించాలని మంత్రి సూచించారు. బహుళైచ్ఛిక ప్రశ్నల్లో సమాధానాలు ఒకేలా అనిపించే అవకాశం ఉన్నందున అయోమయానికి గురికాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. తొలిసారి పరీక్ష రాసే అభ్యర్థులు మరింత జాగ్రత్తగా పరీక్షలు రాయాలని సూచించారు. గతంలో పరీక్షలు రాసిన అభ్యర్థులు తాము చేసిన పొరపాట్లను గుర్తించి, అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాయాలని తెలిపారు.అభ్యర్థులు బృంద చర్చలు నిర్వహించుకొని, ఒకరికొకరు తెలిసిన విషయాలను పంచుకోవాలని మంత్రి సూచించారు. పరస్పర చర్చల ద్వారా అవగాహన పెరుగుతుందని, చదివిన అంశాలు గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ దినపత్రిక చదవాలని అభ్యర్థులకు సూచిస్తూ, సమకాలీన అంశాలపైనా అవగాహన కల్పించాలని శిక్షకులకు తెలిపారు. తమకు అన్నీ తెలుసనే భావనకు తావివ్వకుండా నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవాలని అన్నారు. ఉద్యోగం సాధించిన తర్వాత ఉన్నత పోస్టుల కోసం కూడా ప్రయత్నించాలని సూచించారు. సమస్యలు శాశ్వతం కావని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను, కుటుంబాల ఆశలను నెరవేర్చాలని కోరారు. అభ్యర్థులందరూ పోలీసు యూనిఫాం ధరించి, తాము పుట్టి పెరిగిన ప్రాంతంలో సేవలందించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువత నేర్చుకున్న నైపుణ్యాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని మంత్రి సూచించారు. ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యం పెంచుకొని, సొంతంగా ఉపాధి పొందే దిశగా ముందుకు సాగాలని తెలిపారు. శిక్షణను శ్రద్ధగా పూర్తి చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, జేడీఎం కొండలరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

38 బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి రూ.88.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవోలు జారీ

- కుల సంఘాల ప్రతినిధులకు జీవో పత్రాలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- కార్తీక మాసంలోనే భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసుకోవాలి - ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయడమే లక్ష్యం
- బీసీలకు కేటాయించిన భూములను ఏ ప్రభుత్వం కూడా వెనక్కి తీసుకునే పరిస్థితి లేదు.. అవి బలహీన వర్గాల ఆస్తులు - మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్:రాష్ట్రంలో 38 బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఆయా కుల సంఘాలకు కేటా యించిన భవన నిర్మాణాలకు సంబంధించి రూ.88.50 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. ఈ మేరకు గురువారం మినిస్టర్ క్వార్టర్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వం విడుదల చేసిన జీవో పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీ సురేష్ షెట్కర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయ దేవి, మాజీ ఓబీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, బీసీ సం ఘాల ముఖ్య నేతలు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలు, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవన నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. గతంలో స్థలాలు కేటాయిం చినప్పటికీ కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని, హెచ్ఎండీఏ సహకారంతో ఆ సమస్యలను పరిష్కరించామని చెప్పారు.కుల సంఘాలకు కేటాయించిన స్థలాలను నిర్మాణాలకు అనువుగా తీర్చిదిద్దేందుకు 'రెడీ టు కన్స్ట్రక్షన్' విధానంలో లేఅవుట్లను అభివృద్ధి చేశామని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున కుల సంఘాలు ఎలాంటి జాప్యం చేయకుండా వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. కార్తీక మాసంలోనే ఆత్మగౌరవ భవనాలకు శంకుస్థాపనలు చేసుకోవాలని కోరారు.కేవలం స్థలాలు, నిధులు కేటాయించి చేతులు దులుపుకునే ప్రభుత్వం తమది కాదని, భవనాలను నిర్మించి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఏడాది కాలంలోగా లేదా నిర్మాణ పరిస్థితులను బట్టి నిర్ణయించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.నిర్మాణాలకు అవసరమైన అనుమతులను ఇంజనీరింగ్ శాఖ, హెచ్ఎండీఏ సమన్వయంతో కల్పిస్తామని, సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేసి ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి నెలా నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించి ప్రోగ్రెస్ రిపోర్టులు తీసుకుంటామని చెప్పారు.

→ బీసీల భూములపై దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

బీసీ కుల సంఘాలకు కేటాయించిన భూములను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. బీసీలకు కేటాయించిన భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే కాకుండా ఏ ప్రభుత్వం కూడా తిరిగి తీసుకునే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆ భూముల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.

ధులతో నిర్దీత కాలపరిమితిలో భవన నిర్మాణాలు పూర్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత కుల సంఘాలపై కూడా ఉందని, నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంబంధిత సంఘాల ప్రతినిధులను బాధ్యులుగా చేస్తూ పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బీసీ కుల సంఘాల భవనాల నిర్మాణం, నిర్వహణ కోసం ప్రభుత్వం జీవో నంబర్ 14 ద్వారా కొత్త కార్యవర్గాల ఎంపికకు మార్గదర్శకాలు తీసుకొచ్చిందని తెలిపారు. నిర్మాణాలు ప్రభుత్వ నిర్దేశిత నిబంధనల ప్రకారం జరగాలని, భవనాలను బీసీ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, వసతి సౌకర్యాలు, గ్రంథాలయాలు, సామాజిక కార్యక్రమాలు, కుల సంఘాల అభ్యున్నతికి ఉపయోగించుకోవాలని సూచించారు.ఆర్థికంగా స్థోమత ఉన్న కుల సంఘాలు ప్రభుత్వం కేటాయించిన నిధులకు అదనంగా తమ వంతు సహకారం అందించాలని కోరారు. కుల సంఘాల ప్రతినిధులు అంతర్గత విభేదాలకు తావివ్వకుండా ఐక్యంగా ఉండి భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో పద్మశాలి, పేరక, గౌడ, కాపు తదితర కుల సంఘాల వసతి గృహాల ద్వారా వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని, అదే స్ఫూర్తితో ఇప్పుడు నిర్మించబోయే ఆత్మగౌరవ భవనాలు భవిష్యత్ తరాలకు విద్యా, సామాజిక అభివృద్ధి కేంద్రాలుగా నిలవాలని ఆకాంక్షించారు.

బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వ విధానంలో అంతర్భాగమని, బీసీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రివర్గం, ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని బీసీ కుల సంఘాల ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

→ వి.హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ...

బీసీ కుల సంఘాలన్నీ ఆత్మగౌరవ భవనాలను నిర్మించుకోవాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనను కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయడం బీసీ వర్గాల అభ్యున్నతిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా కులాల వారీగా తమ ప్రత్యేకతలను కాపాడుకుంటూనే అన్ని వర్గాలు ఐక్య భావనతో ముందుకు సాగాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని తెలిపారు.గతంలో ముదిరాజ్, మున్నూరు కాపు కులాలకు ఆత్మగౌరవ భవనాలు కేటాయించినట్లుగానే ఇప్పుడు ఇతర బీసీ కుల సంఘాలకు కూడా అవకాశం కల్పిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయానికి తోడు కులాల్లో ఆర్థికంగా స్థోమత ఉన్నవారు కూడా తమ వంతు సహకారం అందించి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు.



→ జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ...

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో బీసీ కుల సంఘాలు, సంచార జాతుల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలకు బడ్జెట్ సాంక్షన్ జీవోలు అందించడం అభినందనీయమన్నారు. 40 బీసీ కుల సంఘాలు, 36 సంచార జాతుల కులాలకు కలిపి మొత్తం 76 కులాలకు ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి బడ్జెట్ సాంక్షన్ జీవోలు అందించారని పేర్కొన్నారు. హైదరాబాద్ వంటి మహానగరంలో చదువుకునే బీసీ విద్యార్థులకు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఈ భవనాలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు వి.హనుమంతరావులకు బీసీ సంక్షేమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ప్రగతి భవన్‌కు మహాత్మా జ్యోతిబా ఫూలే పేరు పెట్టడం, హైదరాబాద్ నడిబొడ్డున జ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి ఫూలే విగ్రహాలను ముఖ్యమంత్రి స్వయంగా ఆవిష్కరించడం, బీహార్ తర్వాత తెలంగాణలో దేశంలోనే చారిత్రాత్మకంగా కులగణన సర్వే చేపట్టడం వంటి కార్యక్రమాలు బీసీలకు ఈ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను తెలియ జేస్తున్నాయని అన్నారు.అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు కేటాయి ంచినట్లుగానే, బీసీలందరూ కలిసి జయంతులు, సభలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలం కేటాయించి సమగ్ర 'బీసీ భవన్' నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

→ బీసీ భవన్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలి వి.హనుమంతరావు సూచన

అంబర్‌పేట ఛే నంబర్ చౌరస్తా పరిసరాల్లో ఉస్మానియా యూనివర్సిటీకి సమీపంలో ఇప్పటికే ఉన్న స్థలాన్ని బీసీ అవసరాల కోసం వినియోగించుకోవాలని వి.హనుమంతరావు సూచించారు. ఆ స్థలంలో ఇప్పటికే ఫూలే విగ్రహం ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ఆ స్థలం కబ్జాలకు గురవుతోందని తెలిపారు.అక్కడ గ్రంథాలయంతో పాటు రవీంద్రభారతి తరహాలో పెద్ద ఆడిటోరియం నిర్మిస్తే విద్యార్థులకు, బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రికి లేఖ రాశానని, మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ప్రత్యేక చొరవ తీసుకుని ఆ స్థలాన్ని బీసీ అవసరాలకు సద్వినియోగం చేసేలా చూడాలని కోరారు.బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలు కేవలం భవనాలుగా కాకుండా విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా రూపుదిద్దుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న నేతలు ఆకాంక్షించారు.

పుష్కర ఘాట్ల మరమ్మతులు, నూతన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

* జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05 కలెక్టరేట్: గోదావరి పుష్కరాలు--2027 సందర్భంగా జిల్లాకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా లతో కలిసి గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, మౌలిక సదుపాయాల కల్పన, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టైర్--1, టైర్--2, టైర్--3 ప్రాతిపదికన మంగపేట, చుంచుపల్లి, రామన్నగూడెం పుష్కర ఘాట్లను సంసిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా ఘాట్ల వద్ద ప్రస్తుతం ఉన్న సదుపాయాలను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, అదనపు నిర్మాణాలు, నూతన పనులను గుర్తించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.
పుష్కర ఘాట్ల వరకు భక్తులు సులభంగా చేరుకునేందుకు అనుసంధాన రహదారుల నిర్మాణం, అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. రహదారులకు అవసరమైన భూసేకరణ, భూముల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.
భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఘాట్ల వద్ద స్వచ్ఛమైన తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, మహిళలకు దుస్తులు మార్చుకునే గదులు, విద్యుత్ దీపాలు తదితర సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, వ్యర్థాల సేకరణ, తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచిరారు. రవాణా, పార్కింగ్ ఏర్పాట్లపై సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాలను ముందుగానే గుర్తించాలని సూచించారు.
ఘాట్ల వద్ద వైద్య శిబిరాలు, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్‌లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా వైద్యారోగ్య శాఖ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, తమ పరిధిలో చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలను సకాలంలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు,
సంబంధిత శాఖల అధికారులు,
తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాలయాల్లో సకల సౌకర్యాల కల్పనకు చర్యలు

* విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, వసతి గదులు, మౌలిక వసతుల ఏర్పాటు
* రూ.95.50 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05-11-2026 కోనరావుపేట : ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.కోనరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో రూ.56 లక్షలతో నూతన వసతి గృహం, టాయిలెట్ల నిర్మాణం, రూ.9.50 లక్షలతో భవిత కేంద్రం, రూ.30 లక్షలతో ఐకేపీ గోడౌన్ నిర్మాణ పనులకు గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, వసతి గదులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

→ పనులను గడువులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కేజీబీవీ వసతి గృహం, టాయిలెట్లు, భవిత కేంద్రం, ఐకేపీ గోడౌన్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో, ప్రణాళికాబద్ధంగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

→ రూ.30 లక్షలతో ఐకేపీ గోడౌన్

కోనరావుపేట మండల కేంద్రంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఐకేపీ గోడౌన్‌కు కూడా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు. గోడౌన్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి!

* అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం సహించేది లేదు
* అధికారులతో సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దిశానిర్దేశం





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 5:ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.సత్తుపల్లి సింగరేణి గెస్ట్‌హౌస్‌లో గురువారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా శాఖల వారీగా చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజలకు అందుతున్న సేవలపై మంత్రి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ చిత్తశుద్ధితో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టాలి

* ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్, నవంబర్ 5 ప్రజాబలం ప్రతినిధి: నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం జహీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఏర్పడే నీటి కొరత, గ్రామాల్లో తాగునీటి సరఫరా పరిస్థితులు, నీటి వనరుల లభ్యత తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. నీటి ఎద్దడి ఎదుర్కొనే అవకాశం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.
గ్రామాల్లో తాగునీటి సరఫరా పైపులైన్లకు మరమ్మతులు చేపట్టాలని, పనిచేయని బోర్లను గుర్తించి పునరుద్ధరించాలని తెలిపారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల నుంచి నీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు.
వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమస్యలు తీవ్రరూపం దాల్చకముందే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మాణిక్ రావు సూచించారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, జహీరాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తట్టు నారాయణ, ఝరాసంగం మండల అధ్యక్షుడు వెంకటేశం, మొగుడంపల్లి మండల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, కోహీర్ మండల అధ్యక్షుడు నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజిం, ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఎస్ఈ, డీఈ, ఏఈలతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ఈ నెల 6 వరకు గ్రాడ్యుయేటర్స్ ఆన్‌లైన్లో గాని సెల్ ఫోన్ లో గాని ఎన్రోల్మెంట్ అప్లై చేసుకోవచ్చు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05 ఏటూరు నాగారం :గురువారం ఏటూర్ నాగారం మండల కేంద్రంలో ప్రెస్ మీట్ లో ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ మాట్లాడుతూ. ములుగు జిల్లాలో ఉన్న గ్రాడ్యుయేటర్స్, సోదరీ సోదరులకు తెలియజేస్తూ 6 తారీకు ఎమ్మెల్సీ ఓట్లు ఎన్రోల్మెంట్ చేసుకోవడానికి ఆఖరి తేదీ 6 కాబట్టి సోదరి, సోదరులు గ్రాడ్యుయేషన్ 2023 డిసెంబరు నాటికి పూర్తయిన వారు మీ ఫోన్ ల్లో లేక ఆన్లైన్లో అప్లై చేసుకుని ఉండాలని అప్లై చేసుకోవడానికి చివరి తేదీ 6 తారీకు కాబట్టి రేపు అందరూ కూడా ఎన్రోల్మెంట్ చేసుకోవాలని కోరారు 6 తారీకు తర్వాత ప్రొఫెషనల్ సర్టిఫికెట్ ఆధార్ కార్డ్ ఫోటో సంబంధించిన డాక్యుమెంట్స్ తహసిల్దార్ కార్యాలయంలో ఇచ్చి అప్రూవల్ చేసు కోవాలని అన్నారు కేవలం గ్రాడ్యు యేటర్ ఎమ్మెల్సీ ఓటు గా ఎన్రోల్మెంట్ చేసుకో వడానికి చివరి తేదీ
6 తారీకు మాత్రమే అని తెలియ జేసినారు.
ఈ కార్యక్రమంలో యూత్ టౌన్ అధ్యక్షుడు బండారి లక్కీ ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది రాజబాబు భరత్ సద్దాం హుస్సేన్ శ్రావణ్ కుమార్ తొందర రవి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సహకారం అవసరం



హైదరాబాద్ : ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి.ఆర్.టి.ఎఫ్) హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి, శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) డాక్టర్.ఎస్.విజయ భాస్కర్ అన్నారు. గురువారం నాడు గౌలిపురా నుండి లలితా బాగ్ వెళ్ళె దారిలో ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల శాలిబండ లో మెగా టీచర్స్ పెరంట్స్ మీటింగ్ (పి.టి.ఎం) లో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం స్పెషల్ క్లాస్ లు తీసుకొని బోధిస్తున్నారని తల్లిదండ్రులు విద్యార్థులు ఇంటికి వచ్చిన తర్వాత సెల్ ఫోన్,టి.వి లతో కాలక్షేపం చేయకుండా చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు.పాఠశాల ఇంచార్జి ప్రధానోపా ధ్యాయురాలు అంజలి కుమారి మాట్లాడుతూ ప్రతి నెలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పిటిఎం)లో పాల్గొని విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, శ్రీదేవి, ప్రమీల, యాకూబ్, వరలక్ష్మి తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్ట్ లను ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వరద బాధితుల ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య..





* కేసీఆర్ కాలనీలో ముంపునకు గురైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిశీలన.. బాధిత కుటుంబాలకు భరోసా

సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05 : మురుసు తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు సత్తుపల్లి పట్టణంలోని కేసీఆర్ కాలనీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ముంచెత్తాయి. వరద నీరు ఇళ్లలోకి చేరడంతో కింద అంతస్తుల్లో నివసిస్తున్న 32 మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంట్లోని సామగ్రి, నిత్యావసర వస్తువులు నీట మునిగి దెబ్బతినడంతో బాధిత కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయి.
ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కేసీఆర్ కాలనీకి చేరుకుని వరద బాధిత కుటుంబాలను పరామర్శించారు. వరద నీటిలో మునిగిన ఇళ్లను పరిశీలించి, బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా ఇళ్లలోకి నీరు చేరి ఎదురైన నష్టాన్ని బాధితులు ఆయనకు వివరించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన సండ్ర వెంకట వీరయ్య.. ఆపద సమయంలో అధైర్యపడవద్దని, వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, బాధితులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

సిక్సర్ కొట్టిన టీమ్ సైఫర్ట్‌కు షాక్.. గుర్నూర్ మాస్టర్ ప్లాన్ వెనుక అర్ష్‌దీప్, కాంబోజ్



న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా యంగ్ ఫేసర్ గుర్నూర్ బ్రార్ అదరగొట్టాడు. మొదటి ఓవర్లోనే టిమ్ సైఫర్ట్ అతడి బౌలింగ్‌లో సిక్సర్ బాదాడు. అయినా గుర్నూర్ నిరాశ చెందలేదు. వెంటనే తన బౌలింగ్‌లో మార్పులు చేసుకున్నాడు. ఈ క్రమంలో అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్ ఇచ్చిన సలహాలు కూడా అతడికి బాగా ఉపయోగపడ్డాయి. ఆ తర్వాత సైఫర్ట్‌తో పాటు మరో ఇద్దరు న్యూజిలాండ్ బ్యాటర్లను పెవిలియన్‌కు పంపి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.ఆక్లాండ్‌లో జరిగిన తొలి వన్డేలో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 13వ ఓవర్లో గుర్నూర్‌కు బంతి అందించాడు. అయితే తన మొదటి ఓవర్లోనే గుర్నూర్ 13 పరుగులు సమర్పించుకున్నాడు. ఇందులో సైఫర్ట్ కొట్టిన సిక్సర్ కూడా ఉంది. ఆ బంతి కొంచెం ముందుగా పడటంతో బ్యాటర్‌కు భారీ షాట్ ఆడే అవకాశం దక్కిందని గుర్నూర్ గుర్తించాడు. దీంతో తర్వాతి ఓవర్లలో బంతిని కొంచెం వెనక్కి వేసి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాలని నిర్ణయించుకున్నాడు.

ఈ మార్పు గురించి అప్పటికే ఆ మైదానంలో బౌలింగ్ చేసిన అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్‌తో గుర్నూర్ చర్చించాడు. తన 6.5 అడుగుల హైట్ ఉపయోగించుకోవాలంటే హార్డ్ లెంగ్త్‌లో బంతులు వేయాలని వారు సూచించారు. అంటే బ్యాటర్‌కు పూర్తిగా ముందుకు వచ్చి ఆడే అవకాశం ఇవ్వకుండా, పిచ్‌పై కొంచెం వెనక్కి పడేలా వేగంగా బంతులు వేయడం అన్నమాట. దీనివల్ల బంతి ఎక్కువగా బౌన్స్ అవుతుంది. గుర్నూర్ ఎత్తు కూడా అతడికి అదనపు ప్రయోజనం కలిగిస్తుంది. ఈ సలహాను అమలు చేసి అతడు సైఫర్ట్‌ను ఇబ్బంది పెట్టాడు.15వ ఓవర్‌లో గుర్నూర్ వేసిన ఫస్ట్ బంతిని సైఫర్ట్ సరిగ్గా ఆడలేకపోయాడు. బంతి బ్యాట్ పైభాగానికి తగిలి మిడ్ ఆన్ దిశగా వెళ్లింది. అక్కడ ఫీల్డింగ్ చేస్తున్న ప్రత్యామ్నాయ ఆటగాడు రుతురాజ్ గైక్వాడ్ క్యాచ్ అందుకోవడంతో సైఫర్ట్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆ తర్వాత టామ్ లాథమ్, బ్లెయిర్ టిక్నర్ వికెట్లను కూడా గుర్నూర్ తన ఖాతాలో వేసుకున్నాడు. మొత్తంగా 9.2 ఓవర్లలో 44 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ఒక సిక్సర్‌తో మొదలైన అతడి బౌలింగ్.. మూడు వికెట్లతో ముగియడం విశేషం.ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు సమష్టిగా రాణించారు. అర్ష్‌దీప్ వేసుకున్నాడు. మొత్తంగా 9.2 ఓవర్లలో 44 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. ఒక సిక్సర్‌తో మొదలైన అతడి బౌలింగ్.. మూడు వికెట్లతో ముగియడం విశేషం.ఈ మ్యాచ్‌లో భారత బౌలర్లు సమష్టిగా రాణించారు. అర్ష్‌దీప్ సింగ్ నాలుగు వికెట్లు పడగొట్టగా, గుర్నూర్ మూడు వికెట్లు తీశాడు. అన్షుల్ కాంబోజ్ 10 సాధించాడు. దీంతో న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకే ఆలౌటైంది. వర్షం కారణంగా భారత్ లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా నిర్ణయించారు. విరాట్ కోహ్లీ 74 పరుగులతో రాణించడంతో భారత్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. ఐదు వన్డేల సిరీస్‌లో 1–0తో ఆధిక్యం సాధించింది. ఈ మ్యాచ్‌లో కు

కేవలం 1 రూపాయికే 24 రోజుల వ్యాలిడిటీ.. బీఎస్ఎన్ఎల్ మతిపోగొట్టే ప్లాన్..!



: ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ కేవలం 1 రూపాయికే 24 రోజుల ప్లాన్‌ను అందిస్తోంది. అయితే, మీరు ఈ ప్లాన్‌ను (బీఎస్ఎన్ఎల్ ఆఫర్) తీసుకోవాలనుకుంటే ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదు. ఎందుకంటే ఈ ఆఫర్ దీపావళి తర్వాత నవంబర్ 9న ముగుస్తుంది. అందుకే మీరు ఆలస్యం చేస్తే, ఈ అవకాశాన్ని కోల్పోతారు. ఈ ప్లాన్‌లో మీకు లభించే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకోండి. ఈ పథకం ఎవరి కోసం? ఈ స్కీమ్ బీఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ఆఫర్‌గా తీసుకువచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఆఫర్‌ను తీసుకువచ్చింది. ఇది కేవలం 1 రూపాయికే అందిస్తున్నప్పటికీ, ఇతర నెట్‌వర్క్‌ల నుండి బీఎస్ఎన్ఎల్‌కు వచ్చే వినియోగదారులు మాత్రమే దీని ప్రయోజనాన్ని పొందగలరు. అంటే, ఎవరైనా ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ వాడుతున్నట్లయితే వారు ఈ ప్రయోజనాన్ని పొందలేరు. కొత్త వినియోగదారులకు మాత్రమే.ఈ పథకం ఎవరి కోసం? ఈ స్కీమ్ బీఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ఆఫర్‌గా తీసుకువచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ ఆఫర్‌ను తీసుకువచ్చింది. ఇది కేవలం 1 రూపాయికే అందిస్తున్నప్పటికీ, ఇతర నెట్‌వర్క్‌ల నుండి బీఎస్ఎన్ఎల్‌కు వచ్చే వినియోగదారులు మాత్రమే దీని ప్రయోజనాన్ని పొందగలరు. అంటే, ఎవరైనా ఇప్పటికే బీఎస్ఎన్ఎల్ వాడుతున్నట్లయితే వారు ఈ ప్రయోజనాన్ని పొందలేరు. కొత్త వినియోగదారులకు మాత్రమే. మీకు ఏ ప్రయోజనాలు లభిస్తాయి? ఒక రూపాయి ప్లాన్‌లో మీకు 24 రోజుల సర్వీస్ పీరియడ్ లభిస్తుంది. మీరు దేశవ్యాప్తంగా మీకు కావలసినన్ని కాల్స్ కూడా చేసుకోవచ్చు. ఈ ప్లాన్‌లో మీకు ఫ్రీ రోమింగ్ లభిస్తుంది. అంతేకాదు మీకు రోజుకు 100 రూమీల ప్రయోజనం కూడా ఉంటుంది. అన్నింటికన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఒక రూపాయికి కస్టమర్‌కు రోజుకు 1 +డీ డేటా లభిస్తుంది. మీరు మరిన్ని ప్రయోజనాలు పొందాలనుకుంటే దీనికి ఇతర ప్లాన్‌లను కూడా జోడించుకోవచ్చు. దీమీ వద్ద ఒక గొప్ప ప్లాన్: ఈసారి ప్రభుత్వ రంగ సంస్థ అయిన దీమీ తన పోటీ టెలికాం

: ఆస్ట్రేలియా ఆధిపత్యానికి చెక్.. ర్యాంకింగ్స్‌లో దుమ్ములేపిన సౌతాఫ్రికా



టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యానికి సౌతాఫ్రికా బ్రేక్ వేసింది. కేప్‌టౌన్‌లోని న్యూలాండ్స్ మైదానంలో జరిగిన మూడో టెస్టులో కంగారూలను 176 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఒక దశలో మ్యాచ్‌పై పూర్తి పట్టుతో కనిపించిన ఆస్ట్రేలియాకు సౌతాఫ్రికా బౌలర్లు ఊహించని షాక్ ఇచ్చారు. 288 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్‌లో బరిలోకి దిగిన ఆసీస్ కేవలం 111 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను సౌతాఫ్రికా 2–1తో కైవసం చేసుకుంది. అంతేకాదు, ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కూడా దక్కించుకుంది.2018 నాటి వివాదాస్పద మైదానంలో చారిత్రక విజయంఈ మ్యాచ్‌కు న్యూలాండ్స్ మైదానం మరో ప్రత్యేకతను తీసుకొచ్చింది. 2018లో ఇదే వేదికపై ఆస్ట్రేలియా జట్టుకు సంబంధించిన బాల్ ట్యాంపరింగ్ వివాదం ప్రపంచ క్రికెట్‌ను కుదిపేసింది. ఆ ఘటన తర్వాత దాదాపు ఎనిమిదేళ్లకు ఇరు జట్లు మళ్లీ ఇక్కడ టెస్ట్ మ్యాచ్ ఆడాయి. ఈసారి మాత్రం ఆస్ట్రేలియాకు చేదు అనుభవం ఎదురైంది. నిర్ణయాత్మక మూడో టెస్టులో సౌతాఫ్రికా చివరి రోజు అద్భుతంగా పోరాడి మ్యాచ్‌ను తనవైపు తిప్పుకుంది. దీంతో సిరీస్‌తో పాటు టెస్ట్ క్రికెట్‌లో నంబర్ 1 స్థానాన్ని కూడా అందుకుంది.111 పరుగులకే కంగారూల ప్యాకప్288 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. మాట్ రెన్షా పరుగుల ఖాతా తెరవకుండానే రబాడ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. మార్నస్ లబుషేన్ 4, ట్రావిస్ హెడ్ 14, జోష్ ఇంగ్లిస్ 4, అలెక్స్ క్యారీ 2 పరుగులకే అవుటయ్యారు. కూపర్ కొన్నోలీ, మిచెల్ స్టార్క్ డకౌట్ అయ్యారు. దీంతో ఆసీస్ ఓటమి దిశగా సాగింది. కామెరాన్ గ్రీన్ 27 పరుగులు, కెప్టెన్ పాట్ కమిన్స్ 11 పరుగులు చేశారు. నాథన్ లయన్ 33 పరుగులతో నాటౌట్‌గా నిలిచినా జట్టును గెలిపించలేకపోయాడు.

హార్మర్ స్పిన్‌కు ఆసీస్ బ్యాటర్లు బోల్తా

సౌతాఫ్రికా విజయంలో సైమన్ హార్మర్ కీలక పాత్ర పోషించాడు. తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బంది పెట్టి 21.1 ఓవర్లలో కేవలం 16 పరుగులే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. కగిసో రబాడ మూడు వికెట్లు తీసి ఆసీస్ పతనాన్ని వేగవంతం చేశాడు. చివరికి

మీ డబ్బు డబుల్ అవ్వాలా.. కేంద్రం తెచ్చిన ఈ సూపర్ స్కీమ్‌లో పెట్టుబడితో అదిరే లాభాలు..



నేటి రోజుల్లో కేవలం డబ్బు సంపాదించడమే కాదు.. కష్టపడి సంపాదించిన రూపాయిని సరైన మార్గంలో పొదుపు చేయడం కూడా ఎంతో ముఖ్యం. చాలామంది స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్లలో ఉండే రిస్క్ చూసి అటువైపు వెళ్లడానికి భయపడుతుంటారు. పైసా నష్టం లేకుండా, ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సురక్షితమైన రాబడిని కోరుకునే వారికి పోస్టాఫీస్ అందిస్తున్న కిసాన్ వికాస్ పత్ర ఒక అద్భుతమైన మార్గంగా నిలుస్తోంది. కేవలం రూ. 1,000 నుంచే ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసే అవకాశం ఉండటంతో సామాన్యులకు ఇది చక్కటి ఆర్థిక రక్షణ కల్పిస్తోంది. కిసాన్ వికాస్ పత్ర అనేది కేంద్ర ప్రభుత్వ మద్దతుతో నడిచే పాపులర్ చిన్న పొదుపు పథకం. ప్రస్తుత త్రైమాసికానికి ఈ పథకంపై కేంద్ర ప్రభుత్వం వార్షికంగా 7.5 శాతం స్థిర వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీ రేటు ప్రకారం.. ఇందులో ఇన్వెస్ట్ చేసిన మొత్తం 115 నెలల్లో (అంటే సరిగ్గా 9 సంవత్సరాల 7 నెలల్లో) రెట్టింపు అవుతుంది. దీర్ఘకాలిక లక్ష్యాల కోసం, పిల్లల ఉన్నత చదువులు లేదా భవిష్యత్తు అవసరాల కోసం రిస్క్ లేకుండా పొదుపు చేయాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.లెక్కలు ఇలా..రూ.50,000 – – 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 1,00,000రూ.1,00,000 -- 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 2,00,000రూ.5,00,000 – – 9 ఏళ్ల 7 నెలలు -- రూ. 10,00,000రూ. 1,000 నుంచే ప్రారంభం.. గరిష్ట పరిమితి లేదు..ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 1,000 కాగా, ఆపై రూ.100 గుణిజాల్లో ఎంతైనా జమ చేసుకోవచ్చు. అత్యంత ఆకర్షణీయమైన విషయం ఏమిటంటే.. ఇందులో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి గరిష్ట పరిమితి లేదు. మీ ఆర్థిక స్తోమతను బట్టి లక్షల్లోనైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఈ ఖాతాను సింగిల్ ఖాతాగా లేదా గరిష్టంగా ముగ్గురు పెద్దలు కలిసి జాయింట్ ఖాతాగానూ ప్రారంభించవచ్చు. అలాగే 10 ఏళ్లు పైబడిన పిల్లల పేరు మీద గార్డియన్ల పర్యవేక్షణలో కూడా ఖాతా తెరిచే వెసులుబాటు ఉంది.

మధ్యలోనే డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చా?

మెచ్యూరిటీ కంటే ముందే అత్యవసరంగా డబ్బు అవసరమైతే ఏంటనే సందేహం చాలామందికి ఉంటుంది. కేవీపీ ఖాతా ప్రారంభించిన తర్వాత రెండున్నర సంవత్సరాలు పూర్తయితే, నిర్దేశిత నిబంధనలకు లోబడి ఖాతాను క్లోజ్ చేసుకుని అసలు, వడ్డీని విత్‌డ్రా చేసుకునే సదుపాయం కల్పించారు. అంతేకాకుండా ఏదైనా అత్యవసర సమయాల్లో బ్యాంకుల నుంచి పర్సనల్ లేదా బిజినెస్ లోన్లు పొందేందుకు ఈ కేవీపీ సర్టిఫికేట్‌ను పూచీకత్తుగా కూడా

కోహ్లీ, రోహిత్ కానే కాదు.. రికార్డులే అతడి బ్రాండ్.. రహానే ఆసక్తికర కామెంట్స్..!



భారత క్రికెట్‌లో కొత్త తరం నాయకుడిగా ఎదుగుతున్న శుభ్‌మన్ గిల్ తన ఆటతో పాటు కెప్టెన్సీలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. జట్టుకు నాయకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా అతడి బ్యాటింగ్ జోరు తగ్గలేదు. తాజాగా మాజీ భారత కెప్టెన్ అజింక్య రహానే గిల్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ గురించి కాకుండా గిల్ ప్రదర్శనను ప్రత్యేకంగా ప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది.తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన రహానే.. గిల్ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని పేర్కొన్నాడు. అతడి రికార్డులు ఎన్నో విషయాలను చెబుతున్నాయని ప్రశంసించాడు. ముఖ్యంగా గిల్‌లో తనకు బాగా నచ్చేది ఆత్మవిశ్వాసమని వెల్లడిం చాడు. మైదానంలోకి అడుగుపెట్టే విధానం, ఆటపై చూపించే ఉద్దేశం, ప్రతి పరిస్థితిలోనూ ధైర్యంగా ఆడే తీరు ప్రత్యేకమని చెప్పాడు.

ఫామ్ ఎప్పుడూ ఒకేలా ఉండదని, ఒక మ్యాచ్‌లో పరుగులు చేసిన ఆటగాడు మరో మ్యాచ్‌లో విఫలమయ్యే అవకాశం ఉంటుందని రహానే అభిప్రాయపడ్డాడు. అయితే గిల్‌లో ఉన్న ఆత్మవిశ్వాసం అతడిని ప్రత్యేకంగా నిలబెడుతోందని తెలిపాడు.223 పరుగులతో ప్రపంచ రికార్డు!గిల్ ఇటీవల సాధించిన కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు అతడి ప్రతిభకు నిదర్శనం. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో భారీ లక్ష్య ఛేదన సందర్భంగా అజేయంగా 133 బంతుల్లో 223 పరుగులు చేశాడు. కేవలం 117 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసి పురుషుల వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ రికార్డు సృష్టించాడు. వన్డేల్లో కెప్టెన్‌గా అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగానూ నిలిచాడు.

ఇంగ్లండ్‌పై టెస్టుల్లోనూ విధ్వంసం!

టెస్ట్ క్రికెట్‌లోనూ గిల్ తన సత్తా చాటాడు. ఇంగ్లండ్‌తో ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ 161 పరుగులతో సెంచరీ సాధించాడు. ఒకే టెస్టులో కెప్టెన్‌గా రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ శతకాలు బాదడం అతడి ప్రత్యేక ప్రదర్శనగా నిలిచింది.

కెప్టెన్‌గా కూడా మెరుగవుతున్నాడు!

గిల్‌లో రహానే గుర్తించిన మరో ముఖ్యమైన లక్షణం నాయకత్వం. ఆటగాళ్లను సమర్థంగా నిర్వహించడం, బౌలర్లను సరైన సమయంలో మార్చడం, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం అతడిలో కనిపిస్తున్నాయని ప్రశంసించాడు. ప్రతి సిరీస్‌తో కెప్టెన్‌గా గిల్ మరింత పరిణతి సాధిస్తున్నాడని పేర్కొన్నాడు.చివరిగా..బ్యాటింగ్‌లో పరుగుల వరద పారిస్తూ, కెప్టెన్సీలోనూ తనదైన ముద్ర వేస్తున్న గిల్‌పై రహానే ప్రశంసలు అతడి





రామాయణపై రాజమౌళి రివ్యూ.. ఆ హీరో అద్భుతంగా నటించాడంటూ జక్కన్న ప్రశంసలు

భారతీయ ఇతిహాసం రామాయణాన్ని వెండితెరపై సరికొత్తగా ఆవిష్కరించిన చిత్రం 'రామాయణ: పార్ట్ 1'. భారీ బడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో రూపొందిన ఈ సినిమా నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, కన్నడ స్టార్ యశ్ రావణుడిగా, టాలీవుడ్ నటి సాయిపల్లవి సీతాదేవిగా నటించి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఈ నేపథ్యంలో సినిమాను వీక్షించిన దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి తన అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సినిమాలో చూపించిన విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయని రాజమౌళి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా భారతీయ ఇతిహాసాన్ని ఇంత భారీ స్థాయిలో తెరపైకి తీసుకురావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రతి సన్నివేశంలోనూ చిత్రబృందం పడిన కష్టం కనిపిస్తోందని ప్రశంసించారు.

ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్ నటన తనను ప్రత్యేకంగా ఆకట్టుకుందని రాజమౌళి తెలిపారు. ముఖ్యంగా వనవాస ఘట్టం ప్రారంభమైన తర్వాత రాముడి పాత్రలో రణ్‌బీర్ చూపించిన ప్రశాంతత, గంభీరత అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. పాత్రకు అవసరమైన హుందాతనాన్ని ఆయన చక్కగా ప్రదర్శించారని అభిప్రాయపడ్డారు. కేజీఎఫ్ సినిమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న యశ్.. ఈ చిత్రంలో రావణుడి పాత్రలో కనిపించారు. ఆయన తెరపై కనిపించిన ప్రతిసారీ బలమైన ప్రభావం చూపించారని రాజమౌళి ప్రశంసించారు. రావణుడి పాత్రకు కావాల్సిన భయంకరమైన రూపాన్ని, గంభీరమైన వ్యక్తిత్వాన్ని యశ్ అద్భుతంగా ఆవిష్కరించారని పేర్కొన్నారు. సీతాదేవి పాత్రలో సాయిపల్లవి నటన కూడా రాజమౌళిని ఆకట్టుకుంది. సహజమైన అభినయంతో పాటు పాత్రకు అవసరమైన గౌరవం, హుందాతనాన్ని ఆమె తెరపై చూపించారని ప్రశంసించారు. రణ్‌బీర్, యశ్‌లతో పాటు సాయిపల్లవి కూడా తన పాత్రకు పూర్తి న్యాయం చేశారని అభిప్రాయపడ్డారు.సినిమాలోని ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ ఘట్టాలడ్డారు.సినిమాలోని ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ ఘట్టాలు అత్యద్భుతంగా ఉన్నాయని రాజమౌళి తన స్పందనలో పేర్కొన్నారు. ముఖ్యంగా చివరి భాగంలోని సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉన్నాయని తెలిపారు. సినిమా మొత్తాన్ని ఎంతో ఆస్వాదించానని వెల్లడించారు. ఇంతటి భారీ ప్రాజెక్టును అద్భుతమైన దృశ్యరూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితేశ్ తివారీతో పాటు చిత్రబృందం మొత్తానికి రాజమౌళి అభినందనలు తెలిపారు. ఆయన నుంచి వచ్చిన ప్రశంసలతో 'రామాయణ: పార్ట్ 1' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది.ు అత్యద్భుతంగా ఉన్నాయని రాజమౌళి తన స్పందనలో పేర్కొన్నారు. ముఖ్యంగా చివరి భాగంలోని సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉన్నాయని తెలిపారు. సినిమా మొత్తాన్ని ఎంతో ఆస్వాదించానని వెల్లడించారు. ఇంతటి భారీ ప్రాజెక్టును అద్భుతమైన దృశ్యరూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన నిర్మాత నమిత్ మల్హోత్రా, దర్శకుడు నితేశ్ తివారీతో పాటు చిత్రబృందం మొత్తానికి రాజమౌళి అభినందనలు తెలిపారు. ఆయన నుంచి వచ్చిన ప్రశంసలతో 'రామాయణ: పార్ట్ 1' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది.



తెలుగులో ఆ హీరో అంటే పిచ్చి ఇష్టం..

ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో కుర్రకారు హృదయాలను కొల్లగొడుతూ నేషనల్ క్రష్‌గా మారిన కథానాయిక రుక్మిణి వసంత్. కన్నడ ఇండస్ట్రీ ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టిన ఈ బెంగుళూరు భామ, తక్కువ సమయంలోనే తన అందం, అద్భుతమైన అభినయంతో విశేష గుర్తింపు తెచ్చుకుంది. రక్షిత్ శెట్టి సరసన నటించిన 'సప్త సాగరదాచే ఎల్లో' (తెలుగులో 'సప్త సాగరాలు దాటి') చిత్రంలో ప్రియ పాత్రతో ప్రేక్షకుల మనస్సులను గెలుచుకుని సౌత్ ఇండియా మొత్తం మార్మోగిపోయే క్రేజ్ సంపాదించుకుంది.ఇటీవల కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ చిత్రం 'కాంతార చాప్టర్ 1' లో నటించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది రుక్మిణి. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకులు, విమర్శకుల నుంచి విశేష ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుస భారీ ఆఫర్లతో ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్'లో నటిస్తూ టాలీవుడ్‌లో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది.ఇటీవల కాంతార ఫేమ్ రిషబ్ శెట్టి తెరకెక్కించిన మోస్ట్ అవైటెడ్ చిత్రం 'కాంతార చాప్టర్ 1' లో నటించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది రుక్మిణి. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకులు, విమర్శకుల నుంచి విశేష ప్రశంసలు దక్కాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుస భారీ ఆఫర్లతో ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'డ్రాగన్'లో నటిస్తూ టాలీవుడ్‌లో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది.ఈ క్రమంలోనే రుక్మిణి వసంత్ ఒక ఇంటర్వ్యూలో టాలీవుడ్ స్టార్ హీరోలపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. "తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మీకు ఇష్టమైన హీరో ఎవరు? ఎవరితో కలసి జోడీ కట్టాలని ఉంది?" అని ప్రశ్నించగా.. రుక్మిణి ఏమాత్రం సందేహించకుండా తన మనసులోని మాటను బయటపెట్టారు.ఈ క్రమంలోనే రుక్మిణి వసంత్ ఒక ఇంటర్వ్యూలో టాలీవుడ్ స్టార్ హీరోలపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. "తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మీకు ఇష్టమైన హీరో ఎవరు? ఎవరితో కలసి జోడీ కట్టాలని ఉంది?" అని ప్రశ్నించగా.. రుక్మిణి ఏమాత్రం సందేహించకుండా తన మనసులోని మాటను బయటపెట్టారు.తెలుగులో తనకు న్యాచురల్ స్టార్ నాని అంటే ఎంతో ఇష్టమని వెల్లడించారు. నాని నటన చాలా సహజంగా ఉంటుందని, ఆయన చేసే వైవిధ్యమైన పాత్రలు, పండించే భావోద్వేగాలు తనను ఎంతగానో ఆకట్టుకుంటాయని చెప్పారు. ఆయన సరసన ఒక్క సినిమాలోనైనా నటించి స్క్రీన్ షేర్ చేసుకోవాలనేది తన కోరిక అని రుక్మిణి వసంత్ తెలిపారు. ప్రస్తుతం రుక్మిణి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.తెలుగులో తనకు న్యాచురల్ స్టార్ నాని అంటే ఎంతో ఇష్టమని వెల్లడించారు. నాని నటన చాలా సహజంగా ఉంటుందని, ఆయన చేసే వైవిధ్యమైన పాత్రలు, పండించే భావోద్వేగాలు తనను ఎంతగానో ఆకట్టుకుంటాయని చెప్పారు.



రామాయణం చివర్లో హనుమాన్ ఎంట్రీ.. హనుమంతుడి సీన్ అదిరిపోయింది.

బాక్సాఫీస్ వద్ద అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'రామాయణం పార్ట్ 1'. తాజాగా నవంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా థియేటర్లలో విడుదలైంది. డైరెక్టర్ నితీశ్ తివారీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి, యశ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంపై ముందు నుంచి భారీ అంచనాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయింది. ఉదయం నుంచి ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ వస్తుంది. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన క్లైమాక్స్, పోస్ట్ క్రెడిట్ సీన్‌కు సంబంధించిన కీలక వివరాలు నెట్టింట లీక్ కావడంతో సోషల్ మీడియాలో ఒక్కసారిగా రచ్చ మొదలైంది.రావణుడిచే సీత అపహరణ , ఆమెను రక్షించే ప్రయత్నంలో జటాయువు తన ప్రాణాలను త్యాగం చేసి విషాదకరంగా మరణించడంతో కథ ఒక భావోద్వేగ మలుపు తీసుకుంటుంది. ఈ సంఘటనలతో తీవ్రంగా కలత చెందిన శ్రీరాముడు, సీతను రక్షించడానికి ప్రతిజ్ఞ చేస్తాడు. ఆయన సంకల్పం ఒక గొప్ప ప్రయాణానికి నాంది పలుకుతుంది, అది చివరికి రావణుడితో జరిగే ఒక మహా సంగ్రామానికి దారితీస్తుంది. సినిమా ముగింపు దశకు చేరుకుంటుండగా, ప్రధాన తారాగణం, సాంకేతిక నిపుణుల పేర్లు కనిపిస్తాయి. ఇదంతా పక్కన పెడితే అదే సమయంలో హనుమంతుడి ఎంట్రీ సీన్ చూపించారు. అందులో సన్నీ డియోల్ ముఖం చూపించలేదు.. కానీ ఆయన భారీ శారీరక రూపాన్ని అద్భుతమైన విజువల్ ద్వారా చూపించారు. దీంతో ఒక్కసారిగా రామాయణం పార్ట్ 2 పై మరింత అంచనాలు పెరిగాయి.ఈ చిత్రంలో పవర్‌ఫుల్ అంజనేయ స్వామి లేదా హనుమంతుడి పాత్రలో బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో సన్నీ డియోల్ నటిస్తున్న విషయం తెలిసిందే. సినిమా ముగింపు దశలో.. సరిగ్గా ఎండ్ క్రెడిట్స్ పడే సమయంలో హనుమంతుడి పాత్రను పరిచయం చేసే సన్నీ డియోల్ ఎంట్రీ సీన్ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. బ్యాక్‌గ్రౌండ్‌లో హనుమాన్ చాలీసా మ్రోగుతుండగా, సన్నీ డియోల్ హనుమంతుడిగా గాల్లోకి ఎగురుతూ, అమితమైన బలాన్ని ప్రదర్శించే దృశ్యం ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించేలా



భోజనం చేస్తుంటే ప్రొడక్షన్ బాయ్ వచ్చి అవమానించాడు..

టాలీవుడ్ నటుడు రాజీవ్ కనకాల తన సినీ ప్రస్థానంలోని కొన్ని ఆసక్తికరమైన, కొన్ని షాకింగ్ విషయాలను ఇటీవల పంచుకున్నారు. ముఖ్యంగా, ఆయన తన తొలిరోజు షూటింగ్‌లో ఎదుర్కొన్న అవమానకరమైన సంఘటనను, మహేష్ బాబు పోకిరి సినిమాలో అవకాశం కోల్పోయిన వైనాన్ని వెల్లడించారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ, తన నటన జీవితపు తొలిరోజున ఒక ప్రొడక్షన్ బాయ్ తనను అత్యంత అవమానకరంగా మాట్లాడినట్లు గుర్తు చేసుకున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో, తాను చేతులు కడుక్కుంటుండగా, ఆ ప్రొడక్షన్ బాయ్ "హేయ్, బుద్ధుందా లేదా? నువ్వు ఇక్కడ కూర్చున్నావేంటి? పో ఎహే లే" అని అరిచినట్లు తెలిపారు. అప్పటికి హాస్య నటుడు ఏవిఎస్ కూడా సినీ పరిశ్రమకు కొత్త కావడంతో, ఈ సంఘటనపై ఆయన కూడా ఏమీ మాట్లాడలేకపోయారని రాజీవ్ చెప్పారు. ఈ అనుభవం నటుడిగా తన మొదటిరోజు తనకు ఎదురైన ఒక చేదు జ్ఞాపకమని వివరించారు. అంతేకాకుండా, మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాలో అజయ్ పోషించిన కీలక పాత్రకు తాను మొదట ఎంపికైనట్లు రాజీవ్ కనకాల తెలిపారు. ఈ విషయం తనకు ఇటీవల సోషల్ మీడియా ద్వారానే తెలిసిందని పేర్కొన్నారు. గతంలో తను నటించిన అమ్మాయి బాగుంది సినిమాలో తన పాత్ర మరణించినందున, పోకిరిలో మళ్ళీ అలాంటి పాత్రను చేయకూడదని మహేష్ బాబు స్వయంగా సూచించారని, దీంతో అజయ్‌కు ఆ అవకాశం



అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే నా ఇన్‌స్టాగ్రామ్‌లో మెసేజ్ చేయండి

ప్రముఖ నటి రేఖ వేదవ్యాస్ ఓ కార్యక్రమంలో తన వ్యక్తిగత జీవితం, వివాహం, ప్రేమ సంబంధాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా పంచుకున్నారు. తాను ఇప్పటికీ సింగిల్ గానే ఉన్నానని, మంచి జీవిత భాగస్వామి కోసం ఎదురుచూస్తున్నానని ఆమె వెల్లడించారు. బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌తో పోలుస్తూ, తామిద్దరమే సింగిల్ గా మిగిలిపోతామేమో అని సరదాగా వ్యాఖ్యానించారు. తనకు కొన్ని కోట్ల మంది అభిమానులు ఉన్నా, మంచి అబ్బాయి దొరకడం కష్టంగా మారిందని పేర్కొన్నారు.తనకు రాబోయే భర్త ఎలా ఉండాలి అనే దానిపై పెద్ద ప్లానింగ్ ఏమీ లేదని రేఖ తెలిపారు. చిన్నతనంలో వంద పాయింట్లతో కూడిన లిస్ట్ ఉండేదని, ఇప్పుడు అవేమీ లేవని అన్నారు. తన జీవిత భాగస్వామి జెన్యూన్ గా, మంచి వ్యక్తి అయి ఉండాలని, తనను ప్రేమించేవాడై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. బాహ్య సౌందర్యం లేదా ఎత్తు, రంగు వంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వనని, అవి శాశ్వతం కావని స్పష్టం చేశారు. హార్ట్ పర్మనెంట్ అని, గుణానికే తాను విలువ ఇస్తానని అన్నారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఐడి "ఆనందం రేఖ" అని, సీరియస్‌గా సంబంధం కోరుకునే వారు డీఎం చేయవచ్చని సరదాగా సూచించారు.

తనకు రాబోయే భర్త ఎలా ఉండాలి అనే దానిపై పెద్ద ప్లానింగ్ ఏమీ లేదని రేఖ తెలిపారు. చిన్నతనంలో వంద పాయింట్లతో కూడిన లిస్ట్ ఉండేదని, ఇప్పుడు అవేమీ లేవని అన్నారు. తన జీవిత భాగస్వామి జెన్యూన్ గా, మంచి వ్యక్తి అయి ఉండాలని, తనను ప్రేమించేవాడై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. బాహ్య సౌందర్యం లేదా ఎత్తు, రంగు వంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వనని, అవి శాశ్వతం కావని స్పష్టం చేశారు. హార్ట్ పర్మనెంట్ అని, గుణానికే తాను విలువ ఇస్తానని అన్నారు. తన ఇన్‌స్టాగ్రామ్ ఐడి "ఆనందం రేఖ" అని, సీరియస్‌గా సంబంధం కోరుకునే వారు డీఎం చేయవచ్చని సరదాగా సూచించారు.ప్రేమ అనే భావనపై తనకున్న లోతైన అవగాహనను రేఖ వేదవ్యాస్ వివరించారు. టీనేజ్ లవ్, క్రష్, ఇన్ఫాచ్యుయేషన్, అబ్సెషన్, నిజమైన ప్రేమ మధ్య ఉన్న తేడాలను స్పష్టంగా చెప్పారు. క్రష్ : ఇది ఒక వ్యక్తిపై తాత్కాలిక ఆకర్షణ అని, తనకిష్టమైన నటుడిపై లేదా కాలేజీలో ఒక వ్యక్తిపై ఉండే సాధారణ భావన అని పేర్కొన్నారు.ఇన్ఫాచ్యుయేషన్ : ఇది క్రష్ కంటే ఒక అడుగు ముందుందని, తను నాకు బాయ్‌ఫ్రెండ్ అయితే బాగుండు అనే ఆలోచన అని తెలిపారు. అలాగే అబ్సెషన్: ఇది చాలా ప్రమాదకరమని, ఒక వ్యక్తి నాకు కావాల్సిందే లేదంటే అది ఈగోగా మారుతుందని చెప్పారు.ప్రేమ అనే భావనపై తనకున్న లోతైన అవగాహనను రేఖ వేదవ్యాస్ వివరించారు. టీనేజ్ లవ్, క్రష్, ఇన్ఫాచ్యుయేషన్, అబ్సెషన్, నిజమైన ప్రేమ మధ్య ఉన్న తేడాలను స్పష్టంగా చెప్పారు. క్రష్ : ఇది ఒక వ్యక్తిపై తాత్కాలిక ఆకర్షణ అని, తనకిష్టమైన నటుడిపై లేదా కాలేజీలో ఒక వ్యక్తిపై ఉండే సాధారణ భావన అని పేర్కొన్నారు.ఇన్ఫాచ్యుయేషన్ : ఇది క్రష్ కంటే ఒక అడుగు ముందుందని, తను నాకు బాయ్‌ఫ్రెండ్ అయితే బాగుండు అనే ఆలోచన అని తెలిపారు. అలాగే అబ్సెషన్: ఇది చాలా ప్రమాదకరమని, ఒక వ్యక్తి నాకు కావాల్సిందే లేదంటే అది ఈగోగా మారుతుందని చెప్పారు.

మర్పల్లి మా డల్ స్కూల్ ,కళాశాలలో స్పోర్ట్స్ కిట్స్ అందించిన మన చంద్ర ఫౌండేషన్ డాక్టర్ చంద్రప్రియ



వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 5(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలంవికారాబాద్ జిల్లా మార్పల్లి టౌన్ లో తెలంగాణ మాడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలోస్పోర్ట్స్ కిట్స్ అందజేయటం జరిగింది మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఏ చంద్రప్రియ కళాశాల స్కూల్ స్టూడెంట్స్ కి ఎప్పటికి అందుబాటులో ఉంటాను మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి వెళ్ళాలి అని తెలిపారు విద్యార్థులు ఆటల్లో పాటల్లోక్రీడాల్లో విద్యాభ్యాసంలో మంచి నైపుణ్యత పట్టుదల కలిగి ఉండాలి అని తెలిపారు విద్యార్థి దశ నుండి ఒక పట్టుదలతో లక్ష సాధన తో ముందుకు వెళ్లాలి అనుకున్న విజయం వరించేంతవరకు అలుపెరుగని పట్టుదలతో జ్ఞానం అనే సంపదను ఆస్వాదించాలని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు చదువు విషయంలో కానీ క్రీడాల విషయంలో కానీ ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి నేను ఎల్లవేళలా కృషి చేస్తానని మన చంద్ర ఫౌండేషన్ డాక్టర్ చంద్రప్రియ తెలిపారు

ఆడబిడ్డ వివాహానికి మంత్రి సీతక్క ఆర్థిక చేయూత



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05 ఏటూరు నాగారం : ఏటూరునాగారంలో నిరుపేద కుటుంబానికి చెందిన బిడ్డ వివాహం సందర్భంగా రూ.30,000 ఆర్థిక సహాయం అందించి, ఆ కుటుంబానికి అండగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన కుటుంబ సభ్యులు ఆడబిడ్డ వివాహం ప్రతి తల్లిదండ్రికి ఒక ముఖ్యమైన బాధ్యత. అలాంటి సమయంలో ఆర్థిక ఇబ్బందులను గుర్తించి, ముందుకు వచ్చి సహాయం అందించడం ఎంతో అభినం దనీయం. అధికారం అనేది పదవికే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలిచినప్పుడే దానికి నిజమైన సార్థకత చేకూరుతుంది. అన్నారు

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లి విద్యార్థులకు తృతీయ బహుమతి..



కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 05 : తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో, వాసవి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సహకారంతో, హైదరాబాద్‌లోని డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం ఆడిటోరియంలో నిర్వహించిన అంతర్ కళాశాల స్థాయి మాదక్ర దవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా స్కిట్ (నాటిక) పోటీలో తృతీయ బహుమతిని సాధించి, 2,000 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ బహు మతిని తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఎస్పీ చేతుల మీదుగా స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు కూడా అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ డా. చందన ఎన్. విద్యార్థులను అభినం దిస్తూ, మాదకద్రవ్యాల దుష్పరిణా మాలపై సమాజంలో అవగాహన కల్పించ డంలో యు వత కీలక పాత్ర పోషించాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను, సామాజిక బాధ్యతను ప్రశంసించారు ఈ విజయానికి కృషి చేసిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ కమిటీ సభ్యులు, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. విద్యార్థులకు సహకరించి, ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

పశువులకు నట్టల నివారణ మందులు, చర్మవ్యాధి టీకాలు

- పశువులకు నట్టల నివారణ కార్యక్రమం

కొల్చారం, నవంబర్ 05 (ప్రజాబలం): ప్రతి నిధి: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని యనగండ్ల, కిష్టాపూర్ గ్రామాల్లో పశువులకు నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పశువైద్యాధికారి డాక్టర్ ప్రియాంక వాస్ ఆధ్వర్యంలో ఆవులు, దూడలు, గేదెలకు నట్టల నివారణ మందులతో పాటు చర్మవ్యాధి నివారణ టీకాలను అందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక వాస్ మాట్లాడుతూ.. పశువులకు సకాలంలో నట్టల నివారణ మందులు, చర్మవ్యాధి నివారణ టీకాలు వేయించడం ద్వారా వివిధ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. రైతులు ప్రభుత్వం చేపడుతున్న పశువైద్య కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిం చారు. ఆరోగ్యవంతమైన పశుసంపదతో రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, ప్రభాకర్, మానయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



వరద ఉద్ధృతిలో ప్రాణాలకు తెగించి సేవలందించారు.. మీ ధైర్యసాహసాలు అభినందనీయం!

- ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిపై మంత్రి పొంగులేటి ప్రశంసలు
- సొంత ఇల్లు లేని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05: ఆపద సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ధైర్యసాహసాలు అభినం దనీయమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. బేతుపల్లి చెరువు వరద ఉద్ధృతిలో చిక్కుకున్న వారిని ప్రాణనష్టం లేకుండా సురక్షి తంగా బయటకు తీసుకురావడంలో సమయస్ఫూర్తితో వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని అభినందించారు.

బుధవారం రాత్రి మురసు తుపాను ప్రభావంతో బేతుపల్లి చెరువు అలుగు పొంగి వరద ఉద్ధృతి పెరగడంతో మత్స్యకారులను రక్షించే క్రమంలో పడవ బోల్తాపడి 11 మంది వరదలో చిక్కు కున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఖమ్మం కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీతో పాటు వివిధ శాఖల అధికారులు సమ న్వయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆ ర్ఎఫ్ బృందాలు తీవ్రంగా శ్రమించి అందరినీ సురక్షితంగా ఒడ్డుకు చేర్చడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

→ ఆసుపత్రిలో సిబ్బందికి పరామర్శ.. సత్కారం

సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న చాతకొండ ఆరో బెటాలియన్ ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మంత్రి పొంగులేటి గురువారం పరామర్శించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు దివాకర టీఎస్, అంకిత్‌లతో కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

చాతకొండ ఆరో బెటాలియన్‌కు చెందిన ఆర్ఎస్ఐ మురళి, హెడ్ కానిస్టేబుల్ నరేష్, కానిస్టేబుళ్లు వేణు, బాలాజీ, సీతయ్య, కాశీరాంతో పాటు అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎస్.కే. యాసిన్ అజ్వల్, ఎన్. రాజా, నాజర్ వలీ, రామిరెడ్డిలను పరామర్శించి, వారి సేవలను ప్రశంసించారు. రాత్రంతా వరద ఉద్ధృతిలో చిక్కుకున్నప్పటికీ ధైర్యం కోల్పోకుండా బాధితుల రక్షణ కోసం శ్రమించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి శాలువాలు కప్పి సత్కరించి పండ్లు అందజేశారు.

→ సిబ్బందికి ప్రభుత్వం అండగా ఉంటుంది

ఈ ఘటనను బుధవారం రాత్రే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి తెలిపారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టేందుకు కలెక్టర్లు, పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని కొనియాడారు. ఉదయం హెలికాప్టర్ ద్వారా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని భావించినప్పటికీ, అధికారుల సమర్థవంతమైన చర్యలతో ఆ అవసరం లేకుండానే అందరినీ రక్షించగలిగామని పేర్కొన్నారు.బుధవారం రాత్రి 11 గంటల సమయంలో తాను సైతం వరదలో చిక్కుకున్న వారితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పినట్లు గుర్తుచేశారు. విధి నిర్వహణలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన సిబ్బందికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో సొంత ఇల్లు లేని వారు ఎవరైనా ఉంటే, వారు ఏ జిల్లాకు చెందిన వారైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆపత్కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలను కాపాడిన అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి వ్యక్తిగతంగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు ఐఎఫ్‌హెచ్‌ఈ ఫ్యూచర్ సిటీ పోలీసుల సంయుక్త ముందడుగు



- యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు భారీ కార్యక్రమం



హైదరాబాద్, నవంబర్ 5, 2026: (ప్రజాబలం ప్రతినిధి) : యువత సంక్షేమం, మాదకద్రవ్యాల వినియోగ నివారణ, సమాజ భద్రతే లక్ష్యంగా ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ మరియు ఫ్యూచర్ సిటీ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 5, 2026న ఐఎఫ్‌హెచ్‌ఈ క్యాంపస్‌లో భారీ మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఐఎఫ్‌హెచ్‌ఈలోని యాంటీ నార్కోటిక్స్ సెల్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉన్నతస్థాయి పోలీసు అధికారులు, ప్రముఖ విద్యావేత్తలు, న్యాయ నిపుణులు, స్థానిక పోలీసు అధికారులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్ర భావాలు, వాటి వినియోగం వల్ల ఎదురయ్యే సామాజిక, ఆరోగ్య పరమైన సమస్యలు, చట్టపరమైన పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యాసంస్థలను మాదకద్రవ్యాల రహిత ప్రాంగణాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని వివరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ తరుణ్ జోషి, ఐపీఎస్, పోలీస్ కమిషనర్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్, మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసులతో పాటు విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజలు సమిష్టిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువతలో అవగాహన పెంపొందించడం, కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేయడం ద్వారా మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్ట వచ్చని పేర్కొన్నారు.అలాగే శ్రీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (చేవెళ్ల జోన్) మరియు శ్రీ పి. సీతారాం, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ మాద కద్రవ్యాల అక్రమ రవాణా, సరఫరా నెట్‌వర్క్‌లపై పోలీసులు చేపడుతున్న చర్యలను వివరించారు. మాదకద్రవ్యాల నియం త్రణకు వివిధ ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.విద్యాసంస్థ తరఫున డాక్టర్ ఎ. వినయ్ కుమార్, వైస్ ఛాన్సలర్, ఐఎఫ్‌హెచ్‌ఈ, మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్య కరమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం సంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల రహిత విద్యా ప్రాంగణాన్ని కొనసాగించేందుకు ఐఎఫ్‌హెచ్‌ఈ కట్టుబడి ఉందని తెలిపారు. డాక్టర్ ఎస్. విజయలక్ష్మి, రిజిస్ట్రార్, ఐఎఫ్‌హెచ్‌ఈ, మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన విద్యా వాతావరణం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవస రమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. వేణుగో పాల్ రావు, డైరెక్టర్, ఐసీఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్; ప్రొఫెసర్ (డాక్టర్) విజయేందర్ కుమార్, డైరెక్టర్ జనరల్ -- ఐసీఎఫ్ఏఐ లా స్కూల్; ప్రొఫెసర్ (డాక్టర్) సి.ఎస్. శైలజన్, డైరెక్టర్, ఐసీఎఫ్ఏఐ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ తదితర విద్యా ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థుల జీవితాల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనను ఒక భాగంగా మార్చేందుకు సంస్థ తరఫున పూర్తి సహకారం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రజల భద్రత కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం సేవలందిస్తున్న పోలీసు అధికారుల సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. శ్రీ బి. కిషన్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ, చేవెళ్ల); శ్రీ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ, మొకిల పోలీస్ స్టేషన్); శ్రీ ఆర్. లక్ష్మణ్; శ్రీమతి సి. పద్మ మరియు మొకిల పోలీస్ స్టేషన్ సిబ్బంది అందించిన సహకారాన్ని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన నజారియా క్లబ్ (కవరేజ్ పార్ట్‌నర్) మరియు ఐబీఎస్‌కు చెందిన ఐనానా క్లబ్ (రిసోర్స్ పార్ట్‌నర్) సభ్యులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం చివరలో విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసు అధికారులు కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటా మని, ఇతరులకు కూడా అవగాహన కల్పిస్తామని, మాదక్ర దవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.యువత భవిష్యత్తును కాపాడటం మనందరి బాధ్యత -- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి!

16 మందికి పునర్జన్మ ప్రసాదించిన రెస్క్యూ యోధులు!

* ఫైర్ సిబ్బంది సాహసానికి మంత్రులు తుమ్మల, పొంగులేటి ప్రశంసలు
* ఎమ్మెల్యే రాగమయి, కలెక్టర్ దివాకర్ సమన్వయంపై ప్రత్యేక అభినందనలు



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05: సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువులో చోటుచేసుకున్న ప్రమాద ఘటనలో ప్రాణాలకు తెగించి సహాయక చర్యలు చేపట్టి 16 మందిని సురక్షితంగా కాపాడిన చీఫ్=ఖీ, రాణ=ఖీ, అగ్నిమాపక శాఖ సిబ్బందిపై రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి మంత్రులు చెరువు ప్రాంతాన్ని వేర్వేరుగా సందర్శించి సహాయక చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రమాద సమయంలో రాత్రంతా నీటిలో ఉండి, ఏమాత్రం ధైర్యం కోల్పోకుండా బాధితులను రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది చూపిన సాహసం, అంకితభావం, సమయస్ఫూర్తిని మంత్రులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విపత్తు సహాయక బృందాలను సన్మానించి వారి సేవలను కొనియాడారు.



→ ఎమ్మెల్యే చొరవ.. కలెక్టర్ పర్యవేక్షణకు ప్రశంసలు

ప్రమాదం జరిగినప్పటి నుంచి సహాయక చర్యలు పూర్తయ్యే వరకు సంఘటనా స్థలంలోనే ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి సహాయక చర్యలను సమన్వయం చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌ను మంత్రులు ప్రత్యేకంగా అభినందించారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ దివాకర్ రాత్రంతా అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసిన తీరును ప్రశంసించారు. ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతోనే సహాయక చర్యలు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు.

→ ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు మృతుల కుటుంబాల కృతజ్ఞతలు

ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన మృతుల కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ దివాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో తమకు అండగా నిలిచి, రాత్రంతా నిద్రాహారాలు మాని సహాయక చర్యలను పర్యవేక్షించిన ప్రజాప్రతినిధులు, అధికారుల సేవలను కొనియాడారు.

→ప్రజల కష్టాల్లో ముందుండే నాయకురాలు

మహిళా ఎమ్మెల్యే అయినప్పటికీ ప్రమాద సమయంలో ఎలాంటి వెనుకడుగు వేయకుండా ధైర్యంగా ముందుండి సహాయక చర్యలను పర్యవేక్షించిన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చొరవపై నియోజకవర్గ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రజల ఆపదలో అండగా నిలిచే నాయకత్వం తమకు ఎంతో ధైర్యాన్నిస్తోందని అభిప్రాయపడుతున్నారు.

ప్రాణాలను కాపాడేందుకు ప్రాణాలకు తెగించి పనిచేసిన రెస్క్యూ యోధుల సేవలు అభినందనీయమని, వారి సాహసం, అంకితభావం సమాజానికి స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడుతున్నారు.

కొల్చారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి..

* పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



కొల్చారం, నవంబర్ 5 (ప్రజాబలం) ప్రతినిధి: మెదక్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. కృష్ణమూర్తి గురువారం కొల్చారం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల స్థితిగతులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, పెండింగ్ కేసుల వివరాలు, సిబ్బంది పనితీరుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

ముందుగా పోలీస్ స్టేషన్‌లోని కేసుల రికార్డులను పరిశీలించిన సీఐ, దర్యాప్తు ఏ దశలో ఉందనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను గుర్తించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలని సూచించారు.

అనంతరం పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని సీఐ కృష్ణమూర్తి సూచించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం నిఘా ఉంచాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పోలీసుల పనితీరు ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా ఉండాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కొల్చారం ఎస్సై మహమ్మద్ మొయినుద్దీన్,ఏఎస్సై లక్ష్మి రెడ్డి, పోలీస్ సిబ్బంది పీసీ ప్రవీణ్, రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాను సంపూర్ణ కరువు జిల్లాగా ప్రకటించాలి..

* రూ.10 వేల కోట్ల కరువు నివారణ నిధులు కేటాయించాలి



కొల్చారం, నవంబర్ 05 (ప్రజాబలం) ప్రతినిధి: మెదక్ జిల్లాను సంపూర్ణ కరువు జిల్లాగా ప్రకటించి, కరువు నివారణ చర్యల కోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం కొల్చారం మండల తహసీల్దార్ శ్రీనివాస్ చారికి సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కోశాధికారి నరసమ్మ వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా నరసమ్మ మాట్లాడుతూ.. పాలకుల నిర్లక్ష్యం కారణంగా మెదక్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించకపోవడం విచారకరమన్నారు. జిల్లాలో సుమారు 90 శాతం మంది ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని, వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు, వ్యవసాయదారులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులు అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మనోహరాబాద్ మండలంలో ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారో వ్యవసాయ అధికారులు లెక్కలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల్లో సాగు జరుగుతున్నప్పుడు కేవలం మనోహరాబాద్ మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మెదక్ జిల్లాను సంపూర్ణ కరువు జిల్లాగా ప్రకటించాలని, రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. లేనిఎడల క్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య పాల్గొన్నారు

వరద బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే మట్టా రాగమయి భరోసా

* మంత్రి పొంగులేటి సహకారంతో ఒక్కో కుటుంబానికి రూ.5 వేల నగదు, నిత్యావసర సరుకుల పంపిణీ





సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05: మురసు తుఫాన్ ప్రభావంతో వరద ముంపునకు గురై నిరాశ్రయులైన కుటుంబాలకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అండగా నిలిచారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి భరోసా కల్పించారు.

సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ పార్క్ ఎదురుగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న సుమారు 100 కుటుంబాలు మురసు తుఫాన్ కారణంగా ఇళ్లలోకి వరద నీరు చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బాధితుల పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ బుధవారం సాయంత్రం వారిని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించి, వసతి, ఇతర అవసరమైన సదుపాయాలు కల్పించారు.

సత్తుపల్లి పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధితుల పరిస్థితిని తెలుసుకుని, తక్షణ సహాయం అందించాలని ఎమ్మెల్యేకు సూచించారు. ఈ మేరకు గురువారం పునరావాస కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబాలకు రూ.5 వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వరద బాధిత కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకునే వరకు అవసరమైన సహాయక చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మున్సిపల్ చైర్మన్ రిహానా కమల్ పాషా, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాగి వాహనాలు నడిపితే ఇక కఠిన చర్యలే!

* ప్రాణాలతో చెలగాటం వద్దు.. మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దు!
* ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు



ప్రజాబలం ప్రతినిధి (వేములవాడ నవంబర్ -05): వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల అమలులో భాగంగా ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు నేతృత్వంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహన దారుల ప్రాణాలకే కాకుండా రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్, వాహన దారులకు డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలకు ఆర్‌సీ, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి అవసరమైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. వాహనదారులు ప్రయాణించే సమయంలో అన్ని ధ్రువపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలనితెలిపారు.రోడ్డు ప్రమాదం జరిగితే ఒక వ్యక్తి ప్రాణం కోల్పోవడమే కాకుండా, ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రతి వాహనదారుడు తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా ఉపేక్షించేది లేదని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు హెచ్చరించారు.

చౌటకుర్లో ఘనంగా రైతు సదస్సు వ్యవసాయ ప్రదర్శన


* నీటి ఎద్దడిని తట్టుకునే అరుతడి పంటలపై రైతులు దృష్టి సారించాలి
* ఏ డి ఏ రమాదేవి



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 05 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్, వ్యవసాయ కళాశాలకు చెందిన, రావేఫ్ విద్యార్థులు, సంగారెడ్డి తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో, చౌటకూరు,మండల కేంద్రంలో నిర్వహించిన రైతు సదస్సు వ్యవసాయ ప్రదర్శన, విజయవంతంగా జరిగింది, ఈకార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పద్ధతులు, నూతన సాగు విధానాలపై అవగాహన పొందారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, హాజరైన ఆందోల్ సహాయ వ్యవసాయ సంచాలకులు, రమాదేవి, మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజన్లో రైతులు నీటి ఏద్దడిని దృష్టిలో పెట్టుకొని, పంటల సాగు చేపట్టాలని, సూచించారు, మఖ్యంగా నీటి ఎద్దడిని తట్టుకునే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అందుబాటులో ఉన్న నీటిని, పొదుపుగా వినియోగించుకుంటూ అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలని కోరారు, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ ప్రతినిధి డాక్టర్ ఎం మాధవి, మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణ నాణ్యమైన విత్తనాలు ఎంపిక సమతుల్య ఎరువుల వినియోగం వ్యవసాయంలో ఎంతో ముఖ్యమని వివరించారు, రైతులు సాంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ ఆదాయ వనరులపై కూడా దృష్టి సారించాలని, ముఖ్యంగా పుట్టగొడుగుల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు, సంగుపేట అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ,నిర్మల,యాసంగి సీజన్లో సాగు చేసుకోవడానికి అనువైనలాభ దాయకమైన కూరగాయల పంటలు వాటి సాగు విధానాలు పంటల యాజమాన్య పద్ధతులను గురించి రైతులకువివరించారు, సంగారెడ్డి కోఆర్డినేటర్ డాక్టర్ కి అరుణ, మాట్లాడుతూ రాబోయే ఎల్ ని నో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలను ఎంపిక చేసుకోవాలనిసూచించారు తక్కువ నీటితో సమర్థవంతమైన సాగు చేసుకునే పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని నీటి పొదుపు పద్ధతులను అనుసరించాలని పిలుపునిచ్చారు, రైతు సదస్సులో భాగంగా రావేఫ్ విద్యార్థులు ఏర్పాటు చేసిన, వ్యవసాయ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, ఆధునిక వ్యవసాయ పద్ధతులు యాంత్రికరణ, మిశ్రమ పంటల సాగు, సూక్ష్మ నీటి యాజమాన్య పద్ధతులకు సంబంధించిన వర్కింగ్ మాడళ్లను విద్యార్థులు ప్రదర్శించారు, ఈ నమూనాల ద్వారా రైతులకు నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో చౌటకూర్ సర్పంచ్ రామ్ రెడ్డి, చౌటకూర్ వ్యవసాయ అధికారిని ప్రవీణ, ఏఈఓ గాయత్రి, ఆందోల్ వ్యవసాయ అధికారి శ్రీహరి, పుల్మల్ వ్యవసాయ అధికారి చైతన్య, తదితరులు పాల్గొన్నారు, సుల్తాన్పూర్, సరాపల్లి, చౌటకూర్, సంగుపేట్,డాకూర్, బ్రాహ్మణపల్లి,సాయిబాన్ పేట్, తదితర గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వ్యవసాయ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు, విద్యార్థుల ప్రదర్శనల ద్వారా వ్యవసాయంలో నూతన పద్ధతులపై అవగాహన పొందారు, రైతుల భాగస్వామ్యంతో ఈ సదస్సు విజయవంతంగా ముగిసింది...

మర్పల్లి లో కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ భాడి సమావేశలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో శాంత, సర్పంచ్ రామేశ్వర్ తెలిపారు





వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ ఐదు(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శాంత తెలిపారు, గ్రామ సర్పంచ్ రామేశ్వర్ అధ్యక్షతన సమావేశంలో త్రాగునీరు మరియు ప్రశు పశుగ్రాసం నీటిని పొదుపు చేయటం నీటీ సంరక్షణ మరియు సమర్థవంతమైన వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ మరియు కమ్యూనిటీ భూములలో చెరువులలో వ్యక్తిగత రైతుల భూములలో పశుగ్రాసం సాగుచేస్తే ఎకరమునకు 18,800 వస్తుందని రైతులకు తెలియపరచడం జరిగింది, జలసిరి పనులు ఇంకుడు గుంతలు కమ్యూనిటీ సోప్ పిట్స్ ఇంటి పైకప్పులపై వర్షపు నీటి సేకరణ బోర్వెల్ రీఛార్జ్ నిర్మాణాల కోసం పశువులకు గొర్రెలకు మేకల నిమిత్తమై నీటి తొట్టెల నిర్మాణం గురించి మరియు విపిజి రాంజీలో 375 పనుల గురించి గౌరవ సర్పంచ్ గారి ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు మహిళా సంఘాలకు కార్యకర్తలకు తెలపడం జరిగింది. ఈరోజు అంగన్వాడి సెంటర్ మర్పల్లి యందు ఆరోగ్య లక్ష్మీ పథకం కింద కిచిడి మిశ్రమం “తొలిముద్ద ఆరోగ్యానికి బాట “ మూడు సంవత్సర పిల్లల నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీలో అల్పాహారము ప్రారంభించడం జరిగింది. ఇటి కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ రామేశ్వర్ ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆశా వర్కర్లు పిల్లలు మరియు తల్లులు అందరు పాల్గొన్నారు.

ఉన్నత విద్యలో ఏఐ విప్లవానికి 'నెక్ట్స్ 1.0' వేదిక

* గూగుల్ హైదరాబాద్ కార్యాలయంలో క్యాంప్ఎక్స్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక సదస్సు
* డిజిటల్ పరీక్షలు, బోధన, విద్యా పరిపాలనలో ఏఐ వినియోగంపై చర్చ
* భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు రావాలి: ప్రొ. బాలకిష్టారెడ్డి
* పలువురు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, విద్యారంగ ప్రముఖుల భాగస్వామ్యం





హైదరాబాద్, నవంబర్ 5: ఉన్నత విద్యారంగంలో కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకోవడంతోపాటు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను ఆధునీకరించే దిశగా 'నెక్ట్స్ 1.0' సదస్సు కీలక వేదికగా నిలిచింది. క్యాంప్ఎక్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం కొండాపూర్‌లోని గూగుల్ హైదరాబాద్ కార్యాలయంలో ఈ సదస్సు నిర్వహించారు. 'నెక్ట్స్ జనరేషన్ అకడమిక్ ఎకోసిస్టమ్' ఇతివృత్తంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన పలువురు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, విద్యావేత్తలు, ఉన్నత విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. క్యాంప్ఎక్స్ చీఫ్ బ్రాండ్ ఆఫీసర్ మనసా కృష్ణ స్వాగతం పలికారు.

బోధన, పరీక్షల నిర్వహణ, జవాబు పత్రాల డిజిటల్ మూల్యాంకనం, విద్యా నాణ్యత ప్రమాణాలు, క్యాంపస్ నిర్వహణ వంటి విభిన్న రంగాల్లో ఏఐ వినియోగంపై సదస్సులో విస్తృతంగా చర్చించారు. 'న్యూ ఎడ్యుకేషన్ ఎక్స్‌పీరియన్స్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్' అనే పదాలకు సంక్షిప్త రూపమైన 'నెక్ట్స్' ద్వారా విద్యారంగంలో సరికొత్త సాంకేతిక పరిష్కారాలను పరిచయం చేయడంతోపాటు, వాటి ఆచరణాత్మక అమలుపై దృష్టి సారించారు.

→ ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థలో మార్పులు

తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్టారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాబోయే 20--30 సంవత్సరాలు భారతదేశానికి అత్యంత కీలకమని, ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. అంతర్జాతీయ సమాజ అవసరాలకు అనుగుణంగా దేశంలోని విద్యా వ్యవస్థతోపాటు కోర్సుల్లోనూ సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. 21వ శతాబ్దం జ్ఞాన విప్లవానికి నాంది పలుకుతోందని, సాంకేతిక పరిజ్ఞానం, విజ్ఞాన సంపద కలిగిన దేశాలే ప్రపంచాన్ని శాసిస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రపంచం సాంకేతికత ఆధారంగా వేగంగా మారుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో ప్రభుత్వాల విధానాలను సైతం సాంకేతిక పరిజ్ఞానం ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. దేశంలో విమానాశ్రయాలు, విమానయాన సంస్థలు పెరుగుతున్నప్పటికీ, విమానయాన నిర్వహణ కోర్సులను అందించే విద్యాసంస్థలు తక్కువగా ఉన్నాయని గుర్తుచేశారు. పరిశ్రమల అవసరాలకు తగిన మానవ వనరులను సిద్ధం చేయకపోతే ఆయా రంగాలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కృత్రిమ మేధ, విమానయానం, రక్షణ రంగాలకు సంబంధించిన నూతన కోర్సులను ప్రవేశపెట్టాలని సూచించారు. జీఏటీఎస్ వంటి అంతర్జాతీయ ఒప్పందాలకు అనుగుణంగా ఉన్నత విద్యా ప్రమాణాలను మెరుగు పరచుకోవాలని చెప్పారు. చట్టం, రాజ్యాంగంపై అవగాహన లేకపోవడం క్షమించరాని విషయమని, ప్రతి ఒక్కరూ వాటిపై కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

→ పరీక్షల నిర్వహణలో ఏఐతో సరికొత్త మార్పులు

క్యాంప్ఎక్స్ సీటీఓ యల్లాప్రగడ శ్రీకాంత్ 'ఏఐ ఫార్వర్డ్ అకడమిక్స్' అంశంపై కీలక ప్రసంగం చేశారు. ఏఐ సాయంతో జవాబు పత్రాలను డిజిటల్ విధానంలో మూల్యాంకనం చేయడం, మార్కుల కేటాయింపు, ట్యాబ్లెట్ ఆధారిత పరీక్షల నిర్వహణ, ఏఐ కంటెంట్ స్టూడియో, బోధన--అభ్యసన నిర్వహణ వ్యవస్థల పనితీరును వివరించారు. అధ్యాపకులపై పనిభారాన్ని తగ్గిస్తూ, బోధన, పరీక్షల ప్రక్రియలను మరింత సులభతరం చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఏ విధంగా తోడ్పడుతుందో వివరించారు.క్యాంప్ఎక్స్ సీఈఓ యల్లాప్రగడ వెంకట్ మాట్లాడుతూ విద్యాసంస్థల డిజిటల్ అభివృద్ధిలో విద్యార్థులు, అధ్యాపకులు, పరిపాలనా విభాగాల అవసరాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. విద్యార్థుల ప్రవేశాల నుంచి బోధన, పరీక్షలు, ఫలితాలు, వారి విద్యా ప్రగతి వరకు అన్ని ప్రక్రియలను ఒకే డిజిటల్ వ్యవస్థతో అనుసంధానిస్తే సమయం ఆదా కావడంతోపాటు సమాచార నిర్వహణ మరింత సమర్థంగా ఉంటుందని వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యాలను తీర్చిదిద్దడం, అధ్యా పకులకు నిరంతర సాంకేతిక శిక్షణ అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. చీఫ్ బిజినెస్ ఆఫీసర్ కేతన్ శ్రీసాయి కొండబత్తులమాట్లాడుతూ... విద్యాసంస్థలు, సాంకేతిక సంస్థల మధ్య భాగస్వామ్యం బలోపేతమైతే దేశంలో ఆధునిక విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు.

→ విద్యారంగ ప్రముఖులతో కీలక చర్చలు

యల్లాప్రగడ వెంకట్ సమన్వయంతో నిర్వహించిన విద్యారంగ నాయకుల చర్చావేదికలో , జేఎన్‌టీయూ హైదరాబాద్ రెక్టార్ ప్రొఫెసర్ ఎ. దామోదరం, కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ జి. పార్థసారథి వర్మ, అనురాగ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ అర్చన మంత్రి, గోదావరి గ్లోబల్ విశ్వవిద్యా లయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యు. చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఐఐఎల్ఎం విశ్వవిద్యాలయం--గురుగ్రామ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రవికుమార్ జైన్, పంజాబ్‌లోని లామ్రిన్ టెక్ స్కిల్స్ విశ్వవిద్యాలయం సీఈఓ విమల్ మన్హోత్రా చర్చలో పాల్గొన్నారు.

క్యాంప్ఎక్స్ ప్రొడక్ట్ హెడ్ డాక్టర్ బాల నాగేంద్ర ప్రసాద్ 'నెక్ట్స్ జనరేషన్ అక్రెడిటేషన్ మేనేజ్‌మెంట్' అంశంపై ప్రసంగించారు. విద్యాసంస్థలకు నాణ్యతా ప్రమాణాల గుర్తింపు ప్రక్రియలో అవసరమైన సమాచార నిర్వహణ, అంతర్గత నాణ్యత హామీ విభాగం (ఐక్యూఏసీ), జాతీయ విద్యా విధానం--2020 అమలులో సాంకేతికత పాత్రను వివరించారు. అన్ని విభాగాలకు ఒకే విశ్వసనీయ సమాచార వ్యవస్థను అందుబాటులో ఉంచడంతోపాటు, అధ్యాపకుల పర్యవేక్షణలో ఏఐ వినియోగం జరగాల్సిన ప్రాధాన్యతను వివరించారు.

గూగుల్ దక్షిణ ప్రాంత ఎడ్‌టెక్, విద్యా విభాగాల రీజినల్ హెడ్ సిద్ధార్థ్ దల్వాడి, ఏఐ సేల్స్ స్పెషలిస్ట్ సూర్య నిగమ్ 'డీసీజీసీ 4.0 -- గూగుల్ క్లౌడ్‌పై డిజిటల్ క్యాంపస్' అంశంపై ప్రసంగించారు. క్లౌడ్ సాంకేతికత ఆధారంగా విద్యాసంస్థల డిజిటల్ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే విధానాలను పరిచయం చేశారు. క్యాంప్ఎక్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ కొండబత్తుల కేతన్ శ్రీసాయి 'ఏఐ ఆధారిత సమగ్ర క్యాంపస్ నిర్వహణ'పై మాట్లాడుతూ వివిధ విభాగాల కార్యకలాపాలను ఒకే వ్యవస్థతో అనుసంధానించడం ద్వారా పరిపాలనా సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని వివరించారు. క్యాంప్ఎక్స్ భాగస్వామ్య సంస్థ విన్నిపై సీఈఓ రవికిరణ్ పోతినేని తమ కమ్యూనికేషన్ ఇంటెలిజెన్స్ వేదికను పరిచయం చేశారు.

ఓపెన్ ఫోరంలో విద్యాసంస్థల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు క్యాంప్ఎక్స్ నాయకత్వ బృందం సమాధానాలు ఇచ్చింది. అనంతరం 'దేశానికి అవసరమైన విద్యా మౌలిక వసతుల నిర్మాణం' అంశంపై యల్లాప్రగడ వెంకట్ ప్రత్యేక ప్రసంగం చేశారు.ఉన్నత విద్యాసంస్థలకు పరీక్షల నిర్వహణ, జవాబు పత్రాల డిజిటల్ మూల్యాంకనం, విద్యా పరిపాలనకు సంబంధించిన సాంకేతిక సేవలను క్యాంప్ఎక్స్ అందిస్తోంది. గూగుల్ క్లౌడ్ రిజిస్టర్డ్ భాగస్వామిగా కొనసాగుతున్న ఈ సంస్థ, ఏఐ ఆధారంగా విద్యాసంస్థల కార్యకలాపాలన్నింటినీ సమన్వయం చేసే సమగ్ర డిజిటల్ క్యాంపస్ వ్యవస్థల అభివృద్ధిపై దృష్టి సారిస్తోంది.

చిన్న రక్త పరీక్ష తో హెపటైటిస్ ను గుర్తించ వచ్చు ప్రొఫెసర్ లిల్లీ మేరి

హైదరాబాద్ నవంబర్ 5; వైరల్ హెపటైటిస్ అనేది ప్రపంచవ్యాప్తంగా కూడా మరణాలకు ప్రధాన కారణంగా ఉంటుంది. హెచ్ఐవి, టిబి లేదా మలేరియా మరణాల కంటే కూడా ఎక్కువగా 1.5 మిలియన్ మరణాలు సంభవిస్తున్నాయి వీటిలో 90 శాతం మరణాల కారణం హెపటైటిస్ బి వైరస్ (హెచ్ బి వి), హెపటైటిస్ వైరస్ (హెచ్ సి వి)లకు ముందుగా వచ్చే కాలేయ ఇన్ఫెక్షన్లు. కాలేయం ఎంతో కీలక అవయవం అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు.పోషకాలను ప్రాసెస్ చేస్తుంది రక్తాన్ని వడపోస్తుంది ఇన్ఫెక్షన్ తో పోరాడుతుంది. కాలేయం గనుక దెబ్బతింటే దాని పనితీరుపై ఆ ప్రభావం పడుతుంది. బాగా ఆల్కహాల్ తాగటం, విషతుల్యాలు, కొన్ని రకాల మందులు నిర్దిష్ట వైద్య పరిస్థితులు లాంటివి హెపటైటిస్ కు దారి తీసే అవకాశం ఉంది. అయినా కూడా చాలా సందర్భాల్లో హెపటైటిస్ కు కారణంగా వైరస్ నిలుస్తుంది అని ప్రొఫెసర్ లిల్లీ మేరి అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా కూడా హెచ్ఐవి, మలేరియాలతో సహా సాంక్రమిక వ్యాధుల కారణంగా చోటు చేసుకునే మరణాలలో తగ్గుదల చోటు చేసుకున్నప్పటికీ వైరల్, హెపటైటిస్ సంబంధిత మరణాలు మాత్రం 20% పెరిగాయి. వైరల్, హెపటైటిస్ కారణంగా చోటు చేసుకుంటున్న ప్రజా ఆరోగ్య భారం నివారణ బాధ్యతల్లో ఉన్న అంతరాలను దృష్టిలో ఉంచుకొని 2016లో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబుల్ హెచ్ ఓ) మొదట గ్లోబల్ హెల్త్ సెక్టార్ స్ట్రాటజీ ఆన్ వైరల్ హెపటైటిస్ 2016-2021ను ఆమోదించింది.ప్రజారోగ్య ముప్పు కారకాలు హెచ్ బి వి, హెచ్ సి వి ఇన్ఫెక్షన్లు 2030 నాటికి రూపుమాపేందుకు ఈ వ్యూహం



మొదటిసారిగా అంతర్జాతీయ లక్ష్యాలను నిర్దేశించుకుంది. ఈ లక్ష్యాలను చేరుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు వీలుగా ఈ కార్యక్రమ పర్యవేక్షణకు సూచికలను కూడా ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లిల్లీ మేరి మాట్లాడుతూ క్రానిక్ వైరల్ హెపటైటిస్ ను రూపుమాపటం లో ఉన్న ప్రధాన సమస్య ఏమిటంటే ఇన్ఫెక్షన్ కు గురైన వ్యక్తికి తమ క్రానిక్ క్యారియర్ స్టేటస్ గురించి దశాబ్దాల తరబడి ఇతరులకు ఇన్ఫెక్షన్ కు గురి చేసేందుకు గల అవకాశం గురించి తెలియదు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ లివర్ ఫెయిల్యూర్, క్రానిక్ లివర్ వ్యాధులు, క్యాన్సర్ ల చికిత్స వ్యయాలతో సతమతమవుతూ ఉంటుంది. స్క్రీనింగ్, ప్రివెన్షన్ నూతన ఇన్ఫెక్షన్ల రేటును తగ్గిస్తాయి. కానీ ఇప్పటికే ఇన్ఫెక్షన్ కు గురైన వారి సంఖ్య మాత్రం ఒక తరం దాకా అధికంగానే ఉంటుంది. హెపటైటిస్ బి వైరస్ తల్లుల నుంచి నవజాత శిశువులకు సంక్రమించకుండా నిరోధించడం అనేది హెపటైటిస్ బి నియంత్రణ సంబంధిత అవగాహన కార్యక్రమాలలో ప్రధానమైనదిగా ఉంటుంది. తల్లి నుంచి శిశువుకు పెరినాటల్ ట్రాన్స్మిషన్ అనేది అత్యధిక క్రానిక్ కెరియర్ రేటుకు కారణం అవుతుంది. 85% శాతము పుట్టినప్పుడే హెచ్ బీవీ వ్యాక్సిన్ ను హెపటైటిస్ బి ఇమ్యునో గ్లోబులిన్ (హెచ్ బి ఐ జి)తోపాటే ఇవ్వడం ద్వారా ఈ ముప్పును 90 శాతం దాకా తగ్గించవచ్చు. హెచ్సివి, హెచ్ బీవీ థెరపీ అనేది ఇన్ఫెక్షన్ గురైన వ్యక్తులను గుర్తించేందుకు స్క్రీనింగ్ చేయడంతో మొదలవుతుంది. ఆ తర్వాత స్కిల్ ప్రొవైడర్ కు రిఫర్ చేయడం జరుగుతుంది. ఈ రెండు నివారణ చర్యలు కూడా హెచ్ బి వి కేర్ కాస్కేడ్, హెచ్ సి వి క్యూర్ కాస్కెడ్ గా వ్యవహరించబడతాయి. హెచ్బీవీ (77%) లేదా హెచ్సివి (73%) వ్యాధి ఉందని నిర్ధారించబడిన వారిలో నలుగురిలో ముగ్గురు పురుషులే. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలలో హెచ్బీవీ లేదా హెచ్ సి వి ఇన్ఫెక్షన్ రేటు అధికంగా ఉంటుంది. మురికివాడలలో హెచ్బివి ఉనికి ఐదు శాతం గా ఉంది అని ఆచార్యులు లిల్లీ మేరి అన్నారు. అవగాహన స్క్రీనింగ్ అనేది ఈ ఇన్ఫెక్షన్ ను రూపుమాపటం లో తొలి చర్య అందుకు చేయాల్సిందల్లా ఒక చిన్న రక్త పరీక్ష మాత్రమే అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆచార్యులు లిల్లీ మేరి పేర్కొన్నారు.

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మాక్ టెస్టు

* నవంబర్ 5 నుంచి 10 వరకు ఐదు కేంద్రాల్లో నిర్వహణ
* జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి

ప్రజాబలం నవంబర్ 5: టీజీటెట్ ఇన్ సర్వీస్ టీచర్స్--2026పరీక్షకు సిద్ధమవుతున్న ఉపాధ్యాయులకు కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానంపై అవగాహన కల్పించేందుకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మాక్ టెస్టు నిర్వహించనున్నారు. నవంబర్ 5 నుంచి 10వ తేదీ వరకు ఈ పరీక్షకు సంబంధించిన ప్రాక్టీస్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.
జిల్లాలో ఉప్పల్, జవహర్‌నగర్, బాలాజీనగర్ (మల్కాజిగిరి), కుత్బుల్లాపూర్, పోచారం ప్రాంతాల్లోని ఐదు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశారు. ఉపాధ్యాయులు తమకు అనుకూలమైన కేంద్రాన్ని ఎంచుకుని మాక్ టెస్టులో పాల్గొనవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారులు సూచించారు.కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానంపై అవగాహన పెంపొందించడంతో పాటు, పరీక్ష సమయంలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలపై ముందస్తు పరిజ్ఞానం కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. మాక్ టెస్టుకు హాజరయ్యే ఉపాధ్యాయులకు ఓడీ సౌకర్యం ఉండదని, అయితే కేటాయించిన కేంద్రాల్లో కంప్యూటర్, ఇంటర్నెట్ సదుపాయాలను వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు.

గంజాయి తరలిస్తున్న యువకున్ని పట్టుకున్న పోలీసులు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 05 ఏటూరు నాగారం :గురువారం సాయంత్రం నాలుగున్నర గంటలకు మంగపేట ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటో దిగి పారిపోతున్న యువకున్ని పోలీసులు వెంబడించి పట్టుకొని తన చేతిలో ఉన్న సంచిని తెరిచి చూడగా అందులో 360 గ్రాముల గంజాయి ఉండడంతో పోలీసులు ఒక్కసారిగా అవక్కయ్యారు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి విచారించగా రొయ్యూరు గ్రామానికి చెందిన యువకుడిగా గుర్తించారు గత కొంతకాలంగా గంజాయి కి అలవాటు పడి డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపారు దీనితో ఎస్సై మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు దీనిలో ఎస్సై కాంతారావు సుధాకర్ గోపి బాలాజీ సదానందం మహేందర్ ధ్రువ పోలీసులు పాల్గొన్నారు

రామప్ప ఆలయానికి స్టీలు హుండీ బహుకరణ



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి 05 నవంబర్ :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి విశాఖపట్నంకు చెందిన కీల ప్రదీప్ కుమార్, ఝాన్సీరాణి దంపతులు స్టీలు హుండీని బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఇమ్మడి భాస్కర్ మాట్లాడుతూ.. భక్తులు ఆలయ అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు తమ వంతు సహకారం అందించడం అభినందనీ యమన్నారు. భక్తుల సౌకర్యార్థం హుండీని బహుకరించిన దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భక్తులు, దాతల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బందిలు పాల్గొన్నారు.

పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్మెడ



ప్రజాబలం ప్రతినిధి (నవంబర్ -05) : వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్‌తో పాటు 11, 24వ వార్డులకు చెందిన ఎన్నం మణెమ్మ, పీచర శ్రీధర్ రావు, మాదాడి రాజేందర్ రావు మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. కష్టకాలంలో తమకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ఎనుగు తిరుపతిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 10 మందికి జైలు శిక్ష



హైద్రాబాద్ నవంబర్ 5:మద్యం సేవించి వాహనం నడిపిన వారికి నాంపల్లి, కోర్ట్ 10 మందికి జైలు శిక్ష విధించింది.నాంపల్లి లోని కోర్టు లో 75 మందిని హాజరుపరుచిగా 10 మందికి శిక్ష విధించి ఒక్కొక్కరికి 5 రోజుల చొప్పున జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేసినట్లు చిలకలగూడ ట్రాఫిక్ పీఎస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,బి. జగన్ రెడ్డి తెలిపారు.

వాల్మీకి భవన నిర్మాణానికి కోటిన్నర కేటాయించడం హర్షనీయం..



* బోయ కార్పొరేషన్ వైస్ చైర్మన్ నగేష్...

హైద్రాబాద్ నవంబర్ 5 : వాల్మీకి భవన నిర్మాణానికి కోటిన్నర కేటాయించడం హర్షనీయం మని బోయ కార్పొరేషన్ వైస్ చైర్మన్ నగేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిఏం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్, మంత్రి పొన్నం కి కృతజ్ఞతలు తెలిపారు
ఈ భూమి కేటాయింపు, భవన నిర్మాణానికి డబ్బులు కేటాయించడం గత వాల్మీకి పెద్ద కృషి దీనికి మేము ఎంతో గర్విస్తున్నాము. కోటి కాదు కోటిన్నర తీసుకొని వస్తానని చెప్పిన... అలాగే కొట్టిన్నర జీవో వచ్చింది. సిఏం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ కి మరొక్కసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు

* జీవో నంబర్ 24 జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
* తెలంగాణ పద్మశాలి కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ హర్షం



హైద్రాబాద్ నవంబర్5:పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తూజీవో నంబర్ 24 జారీ చేసింది.ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ తెలంగాణ పద్మశాలి కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ మాత్యులు పొన్నం ప్రభాకర్ లకు చైర్మన్ గూడూరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారతెలంగాణ రాష్ట్రంలోని పద్మశాలి సామాజిక వర్గానికి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కల నర్సవీరిందన్నారు. పద్మశాలి సమాజం కోసం హైదరాబాద్ పరిసర ప్రాంతంలోని రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, కోకాపేట గ్రామ పరిధిలో పద్మశాలి ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులను మంజూరు చేస్తూ జీవో నంబర్ 24, జారీ చేయడం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ, సహకారం మరియు ప్రభుత్వ సానుకూల నిర్ణయం ఫలితంగా ఈ కీలకమైన ఉత్తర్వులు వెలువడినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 కోట్లతో పద్మశాలి ఆత్మగౌరవ భవనాన్ని అన్ని మౌలిక సదుపాయాలతో నిర్మించనున్నారు. ఈ భవనంలో విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర అవసరమైన సౌకర్యాలను కల్పించి, పూర్తిస్థాయిలో వినియోగానికి సిద్ధంగా అందించాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ భవనం పద్మశాలి సామాజిక వర్గానికి ఒక ఆత్మగౌరవ ప్రతీకగా నిలవడంతో పాటు, సమాజ అభివృద్ధి, విద్యార్థులు, యువత, మహిళలు, చేనేత కార్మికులు, ఉద్యోగులు, వృత్తి నిపుణులు మరియు సామాజిక సంస్థల కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పద్మశాలి సమాజ అభ్యున్నతి కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమైన ముందడుగు అని గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు గౌరవ బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారికి, తెలంగాణ సీనియర్ భారత జాతీయ కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు -- బీసీ సంక్షేమం మరియు అభివృద్ధి వి. హనుమంతరావు, మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఐఏఎస్ సంబంధిత అధికారులకు మరియు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కుల బంధువులకు, నాయకులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పద్మశాలి సమాజ అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవం కోసం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ గూడూరి శ్రీనివాస్ తెలిపారు.

వైద్య ఆరోగ్య శాఖ నూతన కమిషనర్‌గా ముషారఫ్ అలీ

* నూతన వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌కు మేడ్చల్ జిల్లా జిల్లా డీఎంహెచ్ఓ డా.ఆనంద్ శుభాకాంక్షలు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 5: రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నూతన డైరెక్టర్ / కమిషనర్‌గా ఎం.డి. ముషారఫ్ అలీ ఫారూఖీ, బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ కమిషనర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతూ, నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

అమ్మవార్ల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజల జీవితం సుసంపన్నం కావాలి



గోషామ హల్ ప్రజాబలం ప్రతినిధి గోషామ హల్ : అమ్మవార్ల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితం సుసంపన్నం కావాలని సెట్విన్ మాజీ డైరెక్టర్, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎస్ ధనరాజ్ ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం మీరాలం మండిలోని జగ్జీవన్ నగర్ లో బస్తీ వాసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ లక్ష్మీ అమ్మవారు, శ్రీ మైస మ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతి ష్ట మహోత్సవం వేద పండి తుల వేద మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సెట్విన్ మాజీ డైరెక్టర్ ఎస్ ధనరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడు తూ అమ్మవార్ల కృప కటా క్షంతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవా లని, పంటలు బాగా పండా లని రైతులు రాష్ట్ర ప్రజలు సంతోషంగా జీవించాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు వినోద్, భాగ్యరాజ్, నాగుల్, రమేష్, అనిత, సిహెచ్ యాదగిరి, రవి, శ్రీరాములు, గోపాల్ ,టీ ఎం.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆటో దొంగిలించిన వ్యక్తి అరెస్టు



అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 05 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా : చౌటకూరు మండలం లింగంపల్లి గ్రామంలో తేదీ 28, 8,2026, నాడు రాత్రి12.30, గంటలకు పెద్ద బేగరీ పోచయ్య,అనే వ్యక్తి, తన ఇంటి ముందు పార్కు చేసిన ఆటో నెంబర్ టీఎస్, 34 టి ఏ 4380, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని, ఫిర్యాదు మీద, క్రైమ్ నెంబర్ 142/2026 యు /యస్ 303(ఎ) బి.ఎన్.ఎస్ ఆఫ్ పుల్కల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది, తదుపరి సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అట్టి వ్యక్తులను గుర్తించి, అందులో శివంపేటకు చెందిన ూ-01, ద్వారాంగుల వెంకటేశం, తండ్రి వెంకయ్య, వయసు 27 సంవత్సరాలు, కులము వడ్డెర, వృత్తి కూలి, నివాసము శివంపేట, మండల్ చౌటకూర్, అనే వ్యక్తిని నమ్మదగిన సమాచారం మేరకు, శివంపేట లో ఉన్న తన ఇంటి వద్ద అతనిని అదుపులోకి తీసుకొని, విచారించగా, అతడు తాను చేసిన నేరము అంగీకరించాడు, ద్వారాంగుల వెంకటేశం, మరియు అతని స్నేహితుడైన ూ-2, విక్కీ గౌడ్,రు /ఆఫ్ ఇంద్రేశం, పటాన్చెరు, ఇద్దరు కలిసి సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో ఏదైనా దొంగతనం చేయాలని ఆలోచనతో, తేదీ 28,8,2026, నాడు రాత్రి 12.30, గంటలకు లింగంపల్లి,గ్రామం ఫిర్యాది, బెగరి పోచయ్య,కు సంబంధించిన ఆటోను, దొంగిలించి మరుసటి రోజు, ఇద్దరు కలిసి అట్టి ఆటోను కల్లేరు మండలం కిష్టాపూర్, గ్రామంలోని ూ-03. వడ్డే లక్ష్మణ్ అను అతనికి ఈది దొంగ బండి అని చెప్పగా అతను,45.000/- రూపాయలు ఇస్తాను అని అనగా, వారు ఒప్పుకొనగా 25.000, 25 వేల రూపాయలు ఇచ్చినాడు మిగతావి, సగం పంచుకున్నారు, అట్టి దొంగిలించిన ఆటో కల్లేరు లొ ఉందని చెప్పగాూ-03. లక్ష్మణ్ ఇంటి వద్ద అట్టి దొంగిలించిన ఆటోను పోలీసు వారు స్వాధీనపరచుకోవటం జరిగింది,తదుపరిూ-01. ద్వారంగుల వెంకటేశ,ను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం, కోర్టులో హాజరుపరచగా ూ-2, విక్కీ గౌడ్, మరియుూ-3. వడ్డే లక్ష్మణ్, పరారీలో ఉన్నట్లు పుల్కల్ ఎస్.ఐ, ఎన్, విశ్వజన్ ,తెలిపారు..

నరాల బలహీనత తిమ్మిర్లు తగ్గడానికి గోల్డెన్ మిల్క్, మన ఇంట్లో ఉండే పాలు పసుపు మిరియాలు చాలు!

మన శరీరంలో శీఘ్రంగా సంకేతాలను అందించే విద్యుత్ తీగల్లాంటి నరాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం శారీరక చురుకుదనానికి ఎంతో అవసరం. ఉదయాన్నే తీసుకునే పాలకూర- ఆపిల్ జ్యూస్ నరాల కణాలకు అవసరమైన ఆక్సిజన్, ఫోలేట్లను అందిస్తూ రక్తప్రసరణను వేగవంతం చేస్తుంది. మరోవైపు రాత్రి వేళల్లో తాగే గోల్డెన్ మిల్క్ రోజంతా నరాలపై పడ్డ ఒత్తిడిని, మంటలను తగ్గించి పునరుజ్జీవం కలిగిస్తుంది. పగలు శక్తినందించే ఆకుపచ్చని రసంతో, రాత్రి ఉపశమనమిచ్చే పసుపు పాలతో కూడిన ఈ సహజ ద్వయం నరాల బలహీనతను అరికట్టడానికి అద్భుతమైన మార్గం. ఈ రెండు పానీయాలు ఔషధంలా మాత్రమే కాకుండా మన నాడీవ్యవస్థను దీర్ఘకాలికంగా సంరక్షించే రక్షణ కవచంలా పనిచేస్తాయి.మోడ్రన్ లైఫ్‌స్టైల్, ఒత్తిడి, సరైన పోషకాహారం లోపించడం వల్ల ఈ రోజుల్లో చాలా మంది నరాల బలహీనత, తిమ్మిర్లు, కాళ్ల నొప్పులతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య నుంచి బయటపడటానికి ఖరీదైన మందుల కంటే ఇంట్లోనే లభించే సహజసిద్ధమైన ఆహారమే అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. ముఖ్యంగా మన వంటింట్లో సులభంగా తయారు చేసుకోగల పసుపు పాల కషాయం, పాలకూర- ఆపిల్ జ్యూస్ వంటివి



నాడీవ్యవస్థకు ప్రాణవాయువులా సహాయపడతాయి.
పాలకూరలోని ఫోలేట్, ఆపిల్‌లోని యాంటీఆక్సిడెంట్లు పగలిపూట నరాలకు కావల్సిన శక్తిని అందిస్తే, పసుపు, మిరియాల్లోని కుర్కుమిన్, పైపరిన్ వంటివి నరాల వాపును తగ్గించి ప్రశాంతమైన నిద్రను ఇస్తాయి. ప్రకృతి ప్రసాదించిన ఈ రెండు పానీయాలను మన రోజువారీ దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా నరాల బలహీనతను అరికట్టడమే కాకుండా శరీరానికి తక్షణ ఉత్తేజాన్ని పొందొచ్చు."ఈ రెండేళ్లలో నన్ను ఏమైనా చేయండి.. కానీ నాకు టైం వచ్చినప్పుడు మాత్రం'.. టీడీపీ నేతలకు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వార్నింగ్‌నామినేషన్ వేసి ఇంట్లో నుంచి కాలు బయటపెట్టని అభ్యర్థి.. ప్రచారానికి వెళ్లకపోయినా భారీ మెజార్టీతో గెలుపు, ఏం జరిగిందంటే!తిరుమల శ్రీవారి లడ్డూ, వడ ప్రసాదం ఉచితంగా పంపిణీ.. టీడీపీ నేతలకు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వార్నింగ్‌నామినేషన్ వేసి ఇంట్లో నుంచి కాలు బయటపెట్టని అభ్యర్థి.. ప్రచారానికి వెళ్లకపోయినా భారీ మెజార్టీతో గెలుపు, ఏం జరిగిందంటే! విజయవాడలో ఓటమిపై స్పందించిన ఏబీ వెంకటేశ్వరరావు.. ఆ పనిమాత్రం చేసి తీరతానని వాగ్దానంతిరుమల శ్రీవారి లడ్డూ, వడ ప్రసాదం ఉచితంగా పంపిణీ.. ఈ నెల 7 నుంచి 20 వరకు, టీటీడీ రిటైర్డ్ ఉద్యోగులకు మాత్రమేపసుపు పాల కషాయంఇది శతాబ్దాలుగా మన ఆయుర్వేదంలో ఉపయోగించే శక్తివంతమైన ఔషధం. ఇది రాత్రివేళల్లో నరాలకు విశ్రాంతిని ఇచ్చి వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది.తయారీ విధానంఒక పాత్రలో గ్లాస్ పాలు పోసి చిన్న మంటపై వేడి చేయాలి. పాలలో పసుపు, మిరియాల పొడి, యాలకుల పొడి వేసి సుమారు 5 నిమిషాల పాటు మరిగించాలి. అనంతరం పాలు గోరువెచ్చగా అయిన తర్వాత వడకట్టి, కాస్త బెల్లం కలుపుకుని తాగాలి.ప్రయోజనాలుపసుపులో ఉండే కుర్కుమిన్ నరాలు దెబ్బతినకుండా కాపాడుతుందని అధ్యయనం పేర్కొంది. అయితే పసుపులోని కుర్కుమిన్ శరీరానికి పట్టాలంటే మిరియాల పొడి తప్పనిసరిగా ఉండాలి. ఎందుకంటే
మిరియాల్లో పైపరిన్ ఉంటుంది.

కుర్సం వెంకట నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్



ములుగు జిల్లా ప్రజా బలం ప్రతినిధి నవంబర్ 05మంగపేట :మంగపేట మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీ నర్సా పూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో కుర్సం వెంకట నర్సయ్య (58)మృతి చెందాడు.గురువారం రోజున దశ దిన కర్మ లు నిర్వహించగా,బాడిశ నాగరమేష్ వారి ఇంటికివెళ్లి కుర్సం వెంకట నర్సయ్య గారి చిత్రపటానికి నివాళి అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మి నర్సాపూర్ గ్రామస్థులు కుర్సం విష్ణుమూర్తి, కారం రమేష్,కుర్సం పుల్లయ్య,కుర్సం రామక్క, సంతోష్, మహేష్, రూప భద్రయ్య, పుల్లారావు, పండ శ్రీను, వంశీ, సాంబుల్ సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు

గులాబీ మొక్కకు ఎంతకీ మొగ్గలు తొడగడం లేదా? వింటర్‌లో కొన్ని సింపుల్ చిట్కాలు పాటిస్తే పూల జాతరే!

ఈ రోజుల్లో చాలా మంది గార్డెనింగ్ ఇష్టపడుతున్నారు. ఇంట్లో లేదా పెరట్లో ఏ చిన్నా ఖాళీ ప్రదేశం కనిపించినా మొక్కలు నాటేస్తున్నారు. ఇందులో ముఖ్యంగా పూలు, కూరగాయలు మొక్కలు నాటుతున్నారు. పూల మొక్కల్లో ముఖ్యంగా గులాబీ మొక్కను ఎక్కువ మంది ఇంట్లో నాటుతున్నారు. అయితే, కొన్ని కారణాల వల్ల గులాబీ మొక్కకు పూలు సరిగ్గా పూయవు. అయితే, గులాబీ మొక్క బాగా వికసించడానికి చలికాలం సరైన సమయం. అయితే, ఈ సమయంలో పాటించాల్సిన చిట్కాలేంటో ఇప్పుడు చుద్దాం.పువ్వుల్లో గులాబీ మొక్కకు ప్రత్యేక స్థానం ఉంటుంది. గులాబీలు ఎంత అందంగా ఉంటాయంటే.. ప్రతి ఒక్కరూ ఆ మొక్కల్ని తమ పెరడులో లేదా ఇంట్లో పెంచుకోవాలనుకుంటారు. అయితే, గులాబీ మొక్కను ఎంత జాగ్రత్తగా చూసుకున్నప్పటికీ.. ఒక్కోసారి పూలు పూయవు లేదా చాలా తక్కువ సంఖ్యలో పూలు పూస్తాయి. దీంతో చాలా మంది నిరుత్సాహపడుతుంటారు. అయితే, గులాబీ ప్రియులకు చలికాలం ఒక సువర్ణావకాశం.

అక్టోబర్ నుంచి మార్చి వరకు ఉండే వాతావరణం గులాబీలు సహజమైన రంగులతో, పెద్ద పరిమాణంలో వికసించడానికి అత్యంత అనుకూలమైన సమయం. నర్సరీ నుంచి తెచ్చిన అంటుకట్టిన (గ్రాఫ్టెడ్) మొక్కలైనా, లేదా ఇంట్లో పూత ఆగిపోయిన పాత మొక్కలైనా సరే.. సరైన కత్తిరింపులు,



పోషకాలు నిండిన నేల, తగినంత ఎండ అందిస్తే మీ మొక్క పూలతో కళకళలాడుతుంది. గులాబీ మొక్కకు పూలు విరగబూయాలంటే పాటించాల్సిన చిట్కాలేంటో ఇప్పుడు చుద్దాం.
మీరు మెచ్చే కథనాలు"ఈ రెండేళ్లలో నన్ను ఏమైనా చేయండి.. కానీ నాకు టైం వచ్చినప్పుడు మాత్రం'.. టీడీపీ నేతలకు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వార్నింగ్‌నామినేషన్ వేసి ఇంట్లో నుంచి కాలు బయటపెట్టని అభ్యర్థి.. ప్రచారానికి వెళ్లకపోయినా భారీ మెజార్టీతో గెలుపు, ఏం జరిగిందంటే!తిరుమల శ్రీవారి లడ్డూ, వడ ప్రసాదం ఉచితంగా పంపిణీ.. ఈ నెల 7 నుంచి 20 వరకు, టీటీడీ రిటైర్డ్ ఉద్యోగులకు మాత్రమేనర్సరీ నుంచి తెచ్చిన హైబ్రిడ్ లేదా గ్రాఫ్టెడ్ గులాబీల్ని కనీసం 10ఇ10 అంగుళాల కుండీలో నాటాలి. మొక్కను మట్టిలో పెట్టేటప్పుడు దాని అంటుకట్టిన భాగం మట్టి మట్టానికి కనీసం 2 అంగుళాల పైకి ఉండేలా చూడాలి. దీనివల్ల కాండం కుళ్ళిపోకుండా ఉండి, ఆరోగ్యకరమైన కొత్త కొమ్మలు వస్తాయి. కుండీ అడుగున నీరు సాఫీగా బయటకు వెళ్లడానికి డ్రైనేజ్ రంధ్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలి.

ప్రూనింగ్ సమయం: అక్టోబర్ నెలలో మొక్కకు 60% వరకు హార్డ్ ప్రూనింగ్ (గట్టిగా కత్తిరించడం) చేయాలి. ఎండిపోయిన, బలహీనమైన, తెగుళ్లు సోకిన కొమ్మల్ని పూర్తిగా తొలగించాలి.డెడ్‌హెడ్డింగ్: వాడిపోయిన పూలను ఎప్పటికప్పుడు తొలగించాలి. పూవు కింద మూడు ఆకుల కణుపు ఉన్న భాగం వద్ద 45 డిగ్రీల కోణంలో కత్తిరిస్తే, అక్కడి నుంచి కొత్త పూల కొమ్మలు వేగంగా వస్తాయి.గమనిక: కత్తిరించిన కొమ్మల చివర్లలో ఫంగస్ చేరకుండా పసుపు ముద్ద లేదా ఫంగిసైడ్ రాయడం మంచిది.గులాబీలకు పూత రావడానికి పొటాషియం చాలా ముఖ్యం. కుండీలోని పైమట్టిని గుల్ల చేసి రెండు రోజుల పాటు ఎండ తగలనివ్వాలి. ఎండబెట్టి పొడి చేసిన అరటి తొక్కల పొడి, బంగాళాదుంప తొక్కలు, వాడి ఆరబెట్టిన టీ పొడి లేదా కాఫీ పొడి మిశ్రమాన్ని మట్టిలో కలిపి వెంటనే బాగా నీరు పోయాలి. టీ పొడి నేలను గులాబీలకు ఇష్టమైన కొద్దిపాటి ఆమ్ల గుణం కలిగి ఉండేలా చేస్తుంది.?వర్మీకంపోస్ట్: ప్రతి 3 నెలలకు ఒకసారి కుండీలో అరకిలో వానపాముల ఎరువు (వర్మీకంపోస్ట్) కలపాలి.బోన్ మీల్: వేళ్లు బలంగా మారడానికి, ఫాస్ఫరస్ కోసం పైమట్టి కింద 100 గ్రాముల బోన్ మీల్ వేసి మట్టి కప్పాలి.ఆవ పిండి ద్రవ ఎరువు: చలికాలంలో ఒక పిడికెడు ఆవ పిండిని నీటిలో 3-4 రోజులు నానబెట్టి, బాగా పులిసిన తర్వాత పల్చగా చేసి వేర్లకు ఇస్తే మొక్కకు అవసరమైన వేడి, సూక్ష్మపోషకాలు అందుతాయి.
రోజువారీ జాగ్రత్తలు తీసుకున్నా కొన్ని పాత మొక్కలకు పూత రాదు. అలాంటి వాటికి:
ఆర్గానిక్ గ్రోత్ బూస్టర్లు: సాగరిక, ప్రోమ్, లేదా లిక్విడ్ సీవీడ్ (సముద్రపు నాచు ద్రావణం) వేర్లకు అందించాలి.
కలబంద రసం: కలబంద గుజ్జును నీటిలో కలిపి పల్చగా చేసి వేర్ల దగ్గర పోస్తే సహజ మైక్రోన్యూట్రియెంట్స్, హార్మోన్లు అంది కొత్త చిగుళ్లు, మొగ్గలు పుంజుకుంటాయి.ఎరువుల పద్ధతి: ప్రతి 15 రోజులకు ఒకసారి ఇచ్చే ఎరువుల్ని మార్చండి. ఒకసారి కంపోస్ట్, ఇంకోసారి లిక్విడ్ ఎరువు.ఆకుల నిర్వహణ: పసుపుపచ్చగా మారిన లేదా నల్లటి మచ్చలు వచ్చిన ఆకులను ఎప్పటికప్పుడు తీసేసి మొక్కను శుభ్రంగా ఉంచాలి.

సర్వే సమయంలో ఊరెళ్లిన వారి ఓట్ల రద్దు! - డిక్లరేషన్ ఫారంపై సంతకం లేదంటూ లక్షల అర్జీలపై వేటు

హైదరాబాద్ :తల్లి మరణించడంతో ఊరికెళ్లిన ఓ కుటుంబంలో 10 ఓట్లు రద్దయ్యాయి. వివాహ వేడుక కోసం బంధువుల గ్రామానికెళ్లిన మరో కుటుంబంలోని అందరి పేర్లను ఓటర్ల జాబితా నుంచి పూర్తిగా తొలగించారు. హైదరాబాద్?లో ఎస్ ఐఆర్ ప్రక్రియలో భాగంగా నిర్దిష్ట గడువులోపు ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించలేక ఇలా ఓటు హక్కు కోల్పోయిన బాధితులు కోకొల్లలుగా దర్శనమిస్తున్నారు.ఈ లోపాలను సరిదిద్దడం కోసం అధికారులు తిరిగి ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రయత్నిస్తున్నా, డిక్లరేషన్ ఫారానికి సంబంధించిన సమస్యల కారణంగా ఆ ప్రయత్నాలూ ఫలించడం లేదు. 'నేను మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను' అని డిక్లరేషన్ ఫారంపై సంతకం పెడితే, చట్టప్రకారం తప్పుచేసినట్లే అవుతుందని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వేలాది ఓటు నమోదు దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నా యి.పలువురు ఓటర్ల తొలగింపు కథనాలివీభోలక్‌పూర్‌లో నివసించే సాయిబాబా కుటుంబంలో ఎస్‌ఐఆర్?కు ముందు 11 మంది ఓటర్లు ఉండేవి. అయితే ఓటరు సర్వే తర్వాత ఒక్కరి పేరు మాత్రమే జాబితాలో మిగిలింది. అధికారులు ఇచ్చిన ఎన్యూ మరేషన్ పత్రాల్లో వివరాలు రాసి, తిరిగి సమర్పించే సమయానికి సాయిబాబా తల్లి మరణించారు. దీంతో అతని కుటుంబమంతా నగరం నుంచి సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చింది. తిరిగొచ్చేసరికి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించే గడువు ముగిసింది. దీంతో ముసాయిదా ఓటర్ల జాబితాలో అతని కుటుంబంలోని ఓట్లన్నీ రద్దయ్యాయి.పాత రామంతాపూర్‌కు చెందిన రాజు, అతని భార్య ఓటర్ సర్వే జరిగే సమయంలో వ్యక్తిగత కారణాలతో తమ



సొంతూరికి వెళ్లారు. తిరిగొచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ పత్రాలను ఇచ్చేందుకు వెళ్లగా, గడువు ముగిసిందన్నారు. దీంతో వారిద్దరి ఓట్లు రద్దయ్యాయి.మలక్‌పేటలో నివసించే ఓ ప్రభుత్వ ఉద్యోగి కుటుంబంలో 10 ఓట్లుండగా, పలు కారణాల వల్ల ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వడానికి ఆలస్యమైంది. దీంతో అందరి ఓట్లు రద్దయ్యాయి."నా వయస్సు 70 ఏళ్లు. ఎన్టీఆర్ పార్టీని స్థాపించినప్పటి నుంచి నేను ఓటు వేస్తూనే ఉన్నాను. సర్వే సమయంలో నా ఓటు రద్దయింది. దాన్ని పునరుద్ధరించుకోవ డానికి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. ఆధార్ కార్డును కూడా సాక్ష్యంగా అంగీకరించడం లేదు. ఇన్నాళ్లూ ఓటు వేసిన నేను, ఇంకా బతికే ఉన్నా చనిపోయిన వ్యక్తిగా పరిగణిస్తున్నట్లు ఉంది" - షేక్ మహబూబ్, భోలక్‌పూర్‌మేం తప్పు డు ధ్రువీకరణ ఎందుకివ్వాలి ఓటరు నమోదు కోసం ఫారం-6లో దరఖాస్తుదారులు తమ వివరాలు నింపి, ఫొటోను జత చేసి, చివరలో సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ ఫారంతో పాటు మరో పత్రంపైనా సంతకం చేయాల్సి ఉంటుంది. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల ఓట్ల వివరాలు నమోదు చేయాలి. లేదంటే ఎన్నికల సంఘం నిర్దేశించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి జత చేయాలి. వీటితో పాటు "నేను తొలిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నాను" అని పేర్కొంటూ చివర్లో డిక్లరేషన్ ఫారంపై సంతకం పెట్టాలి. ఎన్యూమరేషన్ పత్రాలు తిరిగివ్వకపోవ డం, తల్లిదండ్రులు లేదా పూర్వీకుల ఓట్లతో మ్యాపింగ్ చేసుకోకపోవడం లేదా బీఎల్వోల నిర్లక్ష్యం వంటి కారణాలతో ఓటు హక్కు కోల్పోయిన బాధితులు డిక్లరేషన్ ఫారంపై సంతకం చేయడానికి అభ్యంతరం తెలుపుతున్నారు. తమ ఓట్లు రద్దు చేస్తే, తిరిగి నమోదు చేసుకోవడానికి తామెందుకు తప్పుడు ధ్రువీకరణ ఇవ్వాలని ప్రశ్నిస్తున్నారు. ఎస్ఐఆర్‌కు ముందు హైదరాబాద్ మహానగర ఓటరు జాబితాలో 1,14,15,542 ఓటర్లుండగా, ముసాయిదా జాబితాలో ఆ సంఖ్య 71,15,441గా నమోదైంది.

సూర్యాపేటలో 150 కిలోల గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్ట్



సూర్యాపేట, : జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి లభ్యమవడం కలకలం రేపింది. 150 కిలోల గంజాయిని తరలిస్తున్న యువకులను కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా.. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.సూర్యాపేట జిల్లాలో భారీ మొత్తంలో గంజాయి తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు.. జిల్లావ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో 150 కేజీల గంజాయిని తరలిస్తున్న ఐదుగురు యువకుల ముఠాపై పోలీసులు దాడి చేశారు. కాగా.. ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా.. మరో ముగ్గురు పరారయ్యారు. ఈ మేరకు నిందితుల నుంచి 150 కిలోల గంజాయి, రెండు ఫోన్లు, ఓ కారును స్వాధీనం చేసున్నారు. రాజమండ్రి నుంచి బెంగళూరుకు గంజాయిను తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా.. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఈ దందాతో ఎవరెవరికి సంబంధం ఉంది. ఇంత పెద్ద మొత్తంలో గంజాయి వీరికి ఎలా లభించింది అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

డిమాండ్ ఫుల్.. ధర నిల్



హాజీపూర్(మంచిర్యాల): సన్నాల సాగుతో మంచి ఆదాయం వస్తుందని ఆశించిన జిల్లా రైతులకు నిరాశే మిగులుతోంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటచేతికి వచ్చే సమయంలో తెగుళ్ల రూపంలో కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. మరో వైపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో రైతుల అవసరాన్ని దళారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. పెట్టు బడులు పెరిగి పంటకు గిట్టుబాటు ధర లభించక సన్నాల సాగు రైతులు బేజారవుతున్నారు.90 శాతం సన్నాల సాగు..మంచిర్యాల జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 1.45లక్షల ఎకరాల్లో వరిసాగు జరిగింది. ఇందులో దాదాపు 90శాతం విస్తీర్ణంలో రైతులు సన్నరకం వరిని సాగుచేశారు. ప్రభుత్వ సన్నధాన్యానికి ప్రోత్సాహ కాలు అందిస్తుందన్న ఆశతో ఎక్కువమంది రైతులు సన్నాలవైపు మొగ్గు చూపారు. సన్నాలకు ప్రభుత్వ మద్దతు ధర క్వింటాళుకు రూ.2460 ప్రకటించింది. దానికి రూ.500 బోనస్ ఇస్తోంది. అయితే పంట చేతి కి వచ్చే సమయంలో పరిస్థితులు తారుమార వుతున్నాయి.చివరి దశలో తెగుళ్ల దాడి..వరిపంట చివరి దశకు చేరుకున్న సమయంలో తెగుళ్లు ఆశించడంతో రైతులు ఆందోళన చెందుతున్నా రు. పంటను కాపాడుకునేందుకు పలుమార్లు పురుగు మందులు పిచికారీ చేయాల్సి వస్తోంది. దీంతో పెట్టు బడి

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు.. 43 మంది మహిళలకు విముక్తి

హైదరాబాద్ : హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్ బట్టబయలు నిందితుల చెర నుంచి 43 మంది మహి ళలకు విముక్తి కల్పించిన పోలీసులు ప్రధాన నిర్వాహకులతో సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలపై లోతుగా దర్యాప్తు నకిలీ ఆధార్ కార్డులు, పత్రాలు సృష్టించి మోసాలకు పాల్పడినట్లు అనుమానం హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్రాష్ట్ర అండాల అక్రమ సేకరణ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి నుంచి అండాలను సేకరించి ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహిళలకు విముక్తి కల్పించారు. ముఠాకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. బేగంపేట్, సరూర్‌నగర్ పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ప్రకాశ్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్, గోపాలపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి పేద మహిళలను ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసుల విచారణలో



తేలింది. ఒక్కో అండం సేకరణకు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ఇస్తామని ఆశ చూపి వారిని హైదరాబాద్‌కు రప్పిస్తున్నారు. ఇక్కడ అద్దె ఇళ్లలో ఉంచి, ఫెర్టిలిటీ సెంటర్లకు అనుసంధానం చేస్తున్నారు. అండాల సేకరణ కోసం మహిళలకు బలవంతంగా హార్మోన్ల ఇంజెక్షన్లు, మందులు ఇస్తున్నట్లు బాధితులు పోలీసులకు తెలిపారు.దాడుల సమ యంలో పోలీసులు హార్మోన్ల ఇంజెక్షన్లు, సిరంజిలు, మాత్రలతో పాటు కీలకమైన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకు న్నారు. ఈ రాకెట్ ప్రధాన నిర్వాహకుడిగా అమిత్ శర్మ (44), మహిళలను రిక్రూట్ చేసే సహ నిర్వాహకురాలిగా నిక్కత్ పర్వీన్ (31)తో పాటు ఏజెంట్లు, ఏఆర్‌టీ బ్యాంక్ మేనేజర్ సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అమిత్ శర్మ ప్రకాశ్ నగర్‌లో రూ.50,000 అద్దె చెల్లిస్తూ రెండేళ్లుగా ఈ కార్య కలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు.మహిళల పేరుతో నకిలీ ఆధార్ కార్డులు, అఫిడవిట్లు, అంగీకార పత్రాలు సృష్టించి ఈ దందా నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నా రు. ఈ రాకెట్ వెనుక ఉన్న ఐవీఎఫ్ సెంటర్లు, ఏఆర్‌టీ బ్యాంకుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై బేగంపేట్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) రెగ్యులేషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది.

బీసీ సంఘాలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్.. ఆత్మగౌరవ భవనాలకు భారీగా నిధులు

హైదరాబాద్ :
వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల కోసం 'ఆత్మగౌరవ భవనాల' నిర్మాణానికి రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) పత్రాలను అందజేశారు. అన్ని కులాల సామాజిక, సాంస్కృతిక, విద్యాభివృద్ధి లక్ష్యంగా ఈ భవనాల నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఆయన తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు



వివరించారు. గతంలో భూములు కేటాయించినప్పటికీ, కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సహకారంతో ఇప్పుడు ఆ అడ్డంకులన్నీ తొలగిపోయాయని చెప్పారు. స్థలాలను 'రెడీ-టు-కన్‌స్ట్రక్ట్' పద్ధతిలో లేఅవుట్లతో అభివృద్ధి చేశామని, ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసినందున కుల సంఘాలు తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు.
సంవత్సరంలోగా ఈ భవనాల నిర్మాణాలు పూర్తి చేసి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులను ఇంజనీరింగ్ విభాగం, హెచ్ఎండీఏ సమన్వయంతో 'సింగిల్ విండో' విధానంలో జాప్యం లేకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాల పురోగతిపై బీసీ సంక్షేమ శాఖ ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తుందని తెలిపారు.
బీసీ కుల సంఘాలకు కేటాయించిన ప్లాట్లను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. ఈ భూములు బలహీన

కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే రైతాంగానికి తీరని నష్టం



మహబూబ్ నగర్ : ఎల్ నినో పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి ఆరోపించారు. జిల్లాలోని నవాబ్ పేట మండలం అమ్మాపూర్ గ్రామంలో మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎండిన పంటలను పరిశీలించి, రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలు కరువు వచ్చినా తట్టుకునే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను డిజైన్ చేసిందని వెల్లడించారు. ఇందులో భాగంగా కాళేశ్వరాన్ని నిర్మించి లక్షలాధి ఎకరాలకు నీరందించారని గుర్తు చేశారు. పంటలు వేసుకున్న రైతులకు నీరందించక, కరెంటు ఇవ్వక కాంగ్రెస్ తీరని నష్టం చేస్తుందని విమర్శించారు. ఎండిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయకపోవడం వల్లే ఈ ప్రాంత రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నవాబ్ పేట లో వందల ఎకరాలు ఎండిపోతే కరువు మండలంగా ప్రకటించలేదని విమర్శించారు. నవాబ్ పేట, మిడ్జిల్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రాత్రి 10 గంటల వరకే బాణసంచా కాల్చాలి



హైదరాబాద్: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దీపావళి పండగ సందర్భంగా బాణసంచాను రాత్రి 10 గంటల వరకే కాల్చాలని డీసీపీ చిత్తలూరి శ్రీధర్‌గౌడ్ అన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. బాణసంచా వ్యాపారులు అనుమతి తీసుకున్న తర్వాతనే దుకాణాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అనుమతి లేకుండా బాణసంచా విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.డీసీపీ: మల్కాజ్‌గిరి జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో టపాసుల వ్యాపారం చేయాలనుకునే వ్యాపారులు ముందుగా డీసీపీ కార్యాలయం, అగ్నిమాపక శాఖ, పేలుడు నియంత్రణ విభాగాల నుంచి అనుమతి తీసుకోవాలి. నిబంధనల ప్రకారం దుకాణాల మధ్య మూడడుగుల దూరం ఉండాలి. ఎదురెదురుగా దుకాణాలను ఏర్పాటు చేయవద్దు. ఇసుకబస్తాలతోపాటు నీటి డ్రమ్ములను, మంటలను ఆర్పే పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి.

ఇచ్చేది రూ.70 వేలు - వసూలు చేసేది రూ.4 లక్షలు - అధిక వడ్డీ ముఠా అరెస్టు

హైదరాబాద్:అమాయకపు ప్రజల అవసరాలే వడ్డీ వ్యాపారుల ఆదాయాలుగా మారుతున్నా యి. పేదలకు అధిక వడ్డీలకు అప్పులిచ్చి సాధారణం కంటే రెట్టింపు వడ్డీ వసూలు చేస్తూ వారి శ్రమను దోచేస్తున్నారు. అప్పు చెల్లించలేని పక్షంలో కొందరైతే ఏకంగా బెదిరింపులకు దిగుతున్నారు. ఇలా పేదలను దోచుకుంటున్న ముఠాకు పోలీసులు చెక్ పెట్టారు. హైదరాబాద్‌లో అధిక వడ్డీల పేరుతో రుణాలిస్తూ అప్పు తీసుకున్న వారిని బెదిరింపులకు గురిచేస్తున్న అక్రమ ఫైనాన్స్ ముఠాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎస్‌వోటీ ఎల్బీనగర్ జోన్, ఎల్బీనగర్ పోలీసులు సంయుక్తంగా నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఇప్పటికే ముగ్గురు అరెస్ట్ కాగా తాజా అరెస్టులతో ఈ కేసులో పట్టుబడిన వారి సంఖ్య ఏడుకు చేరింది. మరో నలుగురు పరారీలో ఉన్నారు."సోషల్ మీడియా ద్వారా వడ్డీకి అప్పు



ఇస్తామని ప్రచారం చేశారు. నగదు అత్యవసరమైన వారు గ్యాంగ్?ను సంప్రదిస్తారు. రెండు రోజుల్లోనే మీకు కావాల్సిన నగదు ఇస్తామని నమ్మబలుకుతారు. అలాగే బాధితులకు కావాల్సిన డబ్బు ఇస్తారు. లక్ష రూపాయలు అప్పు కావాలంటే కేవలం రూ.70 వేలు మాత్రమే ఇస్తారు. మిగతా రూ.30 వేలు ఇవ్వరు. ప్రామిసరీ నోట్ మాత్రం రూ.2 లక్షలకు రాయించుకున్నారు. ఆ రూ.70 వేలకు వడ్డీపై వడ్డీ, చక్రవడ్డి ఇలా పలు రకాలుగా రూ.4 లక్షలు చేస్తారు. ఆ రూ.4 లక్షలు ఇచ్చేంతవరకూ బాధితులను వేధిస్తూనే ఉంటారు" - సుమతి, మల్కాజిగిరి సీపీఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని అధిక వడ్డీలకు రుణాలిస్తూ ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకుని వేధింపులకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. ఓ వృద్ధ మహిళా డాక్టర్‌ను సైతం మోసగించి, ఆమెకు చెందిన రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. నిందితుల నుంచి రెండు కార్లు, 9 మొబైల్ ఫోన్లు, 25 ప్రామిసరీ నోట్లు, 22 ఖాళీ చెక్కులు, భూమికి సంబంధించిన పత్రాలు, నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఇప్పటివరకు ఏడుగురు బాధితులను గుర్తించగా మరో 20 మంది వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మల్కాజిగిరి సీపీ సుమతి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది. అక్రమ ఫైనాన్స్ దందాలు, అధిక వడ్డీ వసూళ్లు, బెదిరింపులకు పాల్పడితే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com